నవభూమి హైదరాబాద్
14 నవంబర్,2024 గురువారం| పేజిలు:9
www.epaper.navabhoomi.in


## కొడంగల్ నుంచే సీఎం రేవంత్ రెడ్డి

# భరతం పడతాం

- కొడంగల్ నుంచే సీఎం రేవంత్ రెడ్డి భరతం పడుతాం.. హెచ్చరించిన కేటీఆర్
- మా పార్టీ వాళ్లందరం కొడంగల్ వెళ్తాం
- పట్నం నరేందర్ రెడ్డిని, రైతులను ఎందుకు అరెస్ట్ చేశారో చెప్పాలి
- వాళ్లేమైనా టెర్రరిస్టులా... కేటీఆర్ నిలదీత



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** ఈ ముఖ్యమంత్రి భరతం పట్టే పనిని కొండగల్ నుంచే మొదలు పెడతాం.. మా పార్టీ వాళ్లందరం కొడంగల్ వెళ్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. కొడంగల్‌లో ప్రజల తిరుగుబాటు, పట్నం నరేందర్ రెడ్డి అరెస్ట్ అంశం, రాష్ట్రంలో భూసేకరణ పేరుతో సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న దురాగతాలపై ప్రజలకు తెలియజేసేందుకే తెలంగాణ భవన్‌లో ప్రెస్ మీట్ నిర్వహిస్తున్నామన్నారు.

పట్నం నరేందర్ రెడ్డిని, రైతులను ఎందుకు అరెస్ట్ చేశారో చెప్పాలి. ఆయననేమైనా టెర్రరిస్టా? నరేందర్ రెడ్డి భార్యకు పోలీసులు సమాధానం చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కోర్టులో ఈ దుర్మార్గాలపై పోరాటం చేస్తాం. రైతులకు అండగా ఉంటాం. మీ ఆనాలోచిత నిర్ణయాలను మానుకోండి. ఫార్మా విలేజ్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి. ఫార్మా సిటీ విషయంలో వీళ్లు హైకోర్టును కూడా మోసం చేస్తున్నారు. బయట ఫార్మా సిటీ రద్దు అంటున్నారు. కోర్టులో మాత్రం ఫార్మా సిటీ ఉందని చెబుతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు.

ఫార్మా సిటీ కోసం తీసుకున్న భూములను వేరే అవసరాలకు వాడటానికి వీలు లేదు. ఫార్మా సిటీ పేరుతో ఫోర్త్ సిటీ, స్కిల్ సిటీ పేరుతో రియల్ ఎస్టేట్ దందా చేస్తున్నారు. అవసరం లేని చోట కూడా భూములు కొని రోడ్లు వేస్తూ ఇన్ సైడర్ ట్రేడింగ్ చేస్తున్నారు.

పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యుల కంపెనీల బాగోతాన్ని ధారావాహిక మాదిరిగా బయటపెడుతూనే ఉంటాం. ఫార్మా విలేజ్ పేరుతో రాష్ట్రాన్ని రావణ కాష్టం చేసే నిర్ణయాన్ని మానుకోండి. ఫార్మా సిటీ కోసం రైతులు ఇచ్చిన భూమిని వారికి తిరిగి ఇస్తామని మాట ఇచ్చారు. ఎప్పుడు ఇస్తారో తేదీ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## నేడు ప్రజాపాలన ప్రజా

# విజయోత్సవ వేడుకలు

- సిఎస్ శాంతి కుమారి



**హైదరాబాద్, నవంబర్ 13, నవభూమి ప్రతినిధి-** ప్రజాపాలన ప్రజా విజయోత్సవ వేడుకల ప్రారంభ కార్యక్రమంలో భాగంగా రేపు, (గురువారం) ఎల్.బీ స్టేడియంలో నిర్వహించే విద్యా శాఖ కార్యక్రమాన్ని విజయ వంతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి పేర్కొన్నారు. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎల్.బీ. స్టేడియంలో రేపు మధ్యాహ్నం నిర్వహించే కార్యక్రమ ఏర్పాట్లపై సంబంధిత ఉన్నతాధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, నగర పోలీస్ కమీషనర్ సి.వీ ఆనంద్, ఫైర్ సర్వీసుల శాఖ డీజీ నాగిరెడ్డి, జీహెచ్ఎంసీ కమీషనర్ ఇలంబర్తి, సమాచార శాఖ స్పెషల్ కమీషనర్ హరీష్ , హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్, పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ వెంకట నర్సింహా రెడ్డి తదితర ఉన్నతాధికారులు ఈ టెలికాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. దాదాపు 14 వేల మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొనే ఈ సమావేశంలో ఏవిధమైన ఇబ్బందులు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సి.ఎస్ అన్నారు. ప్రాధానంగా వివిధ జిల్లాల నుండి వచ్చే వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ ఇబ్బదులు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు కావాల్సిన మౌలిక సదుపాయాల కల్పన చేపట్టాలని, భద్రతకు ప్రాధాన్యత నివ్వాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని అత్యంత వేడుకగా నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## నోటీసులివ్వకుండానే

# కూల్చేశారు

## యజమాని ఒకరైతే.. మరొకరు కబ్జాదారంటూ హడావిడి

## తాము రెగ్యులరైజ్ చేసుకున్నామంటున్న యజమాని

**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** హైడ్రా బృందం మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాజ్‌సుఖ్‌నగం లో బుధవారం హల్‌చల్ చేసింది. స్థల యజమాని లేని సమయంలో ఒక్కసారిగా జేసీబీలతో హైడ్రా బృందాలు వచ్చి రోడ్డుపై అడ్డంగా ఉందంటూ ప్రహరీని కూల్చేసింది. నాగారం మున్సిపాలిటీ పరిధి 16వ వార్డులోని ఈస్ట్ హనుమాన్‌నగర్ రాజ్‌సుఖ్ నగర్ కాలనీలో సర్వే నంబర్ 146లో 40 అడుగుల విస్తీర్ణంలో ఉన్న రోడ్డును ఆక్రమించి కట్టిన నిర్మాణాన్ని కూల్చివేశారు. 40 ఫీట్ల రోడ్డును కబ్జా చేసి ప్రహరీ నిర్మించారని హైడ్రా అధికారులకు కాలనీవాసులు ఫిర్యాదు చేయడంతో బుధవారం హైడ్రా అధికారులు రెండు బృందాలుగా విడిపోయి జేసీబీల సహాయంతో రోడ్డుకు అడ్డుగా నిర్మించారంటూ గోడను తొలగించారు.

ప్రజలకు ఇబ్బందిగా ఉన్న రోడ్డు సమస్యను పరిష్కరించాలని పలు కాలనీల వాసుల హైడ్రా దృష్టికి తీసుకురావడంతో అన్ని పత్రాలు పరిశీలించామని, రోడ్డును కబ్జా చేసి నిర్మించినట్లు నిర్ధారించిన తర్వాతే ప్రహరీని కూల్చివేశామని హైడ్రా అధికారులు తెలిపారు. అయితే హైడ్రా బృందం కూల్చివేతలు చేపట్టడానికి అక్కడికి వచ్చిన సమయంలో స్థానికులంతా టెన్షన్ పడ్డారు. ఆక్రమణలంటూ ఎలాంటి నోటీసులు రాకున్నా.. ఎవరి ఇండ్లు కూల్చుతారో అంటూ అందరూ భయపడిన పరిస్థితి. అయితే హైడ్రా ప్రహరీ కూల్చేసిన తర్వాత స్థానికులకు తాము కేవలం ఆక్రమణలు మాత్రమే తొలగిస్తామని చెప్పారు.నాగారంలో హైడ్రా కూల్చివేతల తర్వాత ఆ స్థలాన్ని మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి ఆక్రమించినట్లు చెబుతూ హైడ్రా ప్రెస్‌నోట్ విడుదల చేసింది. నాగారం ప్రధాన రహదారికి కలిపే రోడ్డును నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి ఆక్రమించి ప్రహరీ నిర్మించినట్లు హైడ్రాకు ఫిర్యాదు అందింది. రెండు రోజుల్లో విచారణ చేపట్టి రోడ్డును ఆక్రమించినట్లు హైడ్రా నిర్ధారించింది. వెంటనే కూల్చివేయాలంటూ హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశాల మేరకు కూల్చివేసినట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.కీసర పోలీస్ స్టేషన్‌లో చంద్రారెడ్డిపై ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నప్పటికీ.. మళ్లీ ఫిర్యాదు చేయలేదంటూ వేరొక ప్రకటన ఇచ్చారు. మరో వైపు మున్సిపల్ కమిషనర్‌తో మాట్లాడినట్లు హైడ్రా ప్రెస్‌నోట్‌లో పేర్కొన్నప్పటికీ తనతో ఎవరూ మాట్లాడలేదని కమిషనర్ చెప్పారు.అయితే హైడ్రా కూల్చివేసిన నిర్మాణానికి సంబంధించిన ప్రస్తుత యజమాని పాపిరెడ్డి కాగా హైడ్రా తన ప్రెస్‌నోట్‌లో చంద్రారెడ్డి పేరును ప్రస్తావించింది. అంతేకాకుండా ఈ నిర్మాణానికి సంబంధించి హెచ్ఎండీఏ నుంచి రెగ్యులరైజేషన్ ఉండగా.. గతంలో కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదుపై ఒక కమిటీ నివేదిక కూడా ఇచ్చిందని యజమాని పాపిరెడ్డి చెబుతున్నారు.

# గ్రూప్-3 పరీక్షల ఏర్పాట్లు





**హైదరాబాద్, నవంబర్ 13, నవభూమి ప్రతినిధి-** గ్రూప్-3 పరీక్షల ఏర్పాట్లు, వరి/పత్తి కొనుగోళ్ల పురోగతి, కొత్త నర్సింగ్/పారామెడికల్ కాలేజీల ప్రారంభం, కొనసాగుతున్న సామాజిక ఆర్థిక సర్వే మొదలగు ప్రధాన అంశాల పై బుధవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు/సీపీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు . రాష్ట్రవ్యాప్తంగా 1401 పరీక్షా కేంద్రాల్లో దాదాపు 5.36 లక్షల మంది విద్యార్థులు గ్రూప్-3 పరీక్షలకు హాజరవుతున్నారని సీఎస్ తెలిపారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు టీజీపీఎస్సీ ద్వారా విస్తృత ఏర్పాట్లు చేసినట్లు ఆమె తెలిపారు. గ్రూప్-1 పరీక్షల మాదిరిగానే గ్రూప్-3 పరీక్షలను కూడా సజావుగా, సక్రమంగా నిర్వహించేలా చూడాలని కలెక్టర్లకు సూచించారు. జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, సీపీలు స్వయంగా పర్యవేక్షించి అన్ని పరీక్షా కేంద్రాల వద్ద విస్తృత ఏర్పాట్లు ఉండేలా చూడాలని, ఫూల్ ప్రూఫ్ పద్ధతిలో పరీక్షలు నిర్వహించాలని ఆమె ఆదేశించారు. టీజీపీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డి పరీక్షల నిర్వహణకు కమిషన్ చేసిన ఏర్పాట్లను సంక్షిప్తంగా వివరించారు. పరీక్షలను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు కలెక్టర్లకు అవసరమైన ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రస్తావిస్తూ, జిల్లా కలెక్టర్లు వరి ధాన్యం రాకను ప్రతిరోజూ నిశితంగా పరిశీలించాలని వరి దిగుబడి కి అనుగుణంగా కొనుగోళ్లు జరిగేలా జాగ్రత్త వహించాలని కోరారు. ఈ సీజన్‌లో మునుపెన్నడూ లేని విధంగా వరి దిగుబడి వస్తున్నందున క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించి కొనుగోళ్లు వేగవంతం చేయాలని, గోదాములకు ధాన్యం రవాణా చేయాలని, త్వరగా చెల్లింపులు జరిగేలా చూడాలని కలెక్టర్లను కోరారు. ప్రత్యేక అధికారులు తమ నిర్దేశిత జిల్లాల్లో వరి తరలింపును పర్యవేక్షించాలని, సిబ్బందికి అవసరమైన సహాయాన్ని అందించడం ద్వారా సమస్యలను పరిష్కరించి రైతుల్లో విశ్వాసాన్ని నింపాలని అధికారులందరూ తప్పనిసరిగా ప్రతిరోజూ కొనుగోలు కేంద్రాలను సందర్శించాలని ఆమె ఆదేశించారు. కొత్తగా మంజూరైన నర్సింగ్/పారామెడికల్ కాలేజీలకు సంబంధించి మిగిలిపోయిన మరమ్మత్తు పనులను కూడా గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్లను సీఎస్ ఆదేశించారు. సామాజిక ఆర్థిక కులాల సర్వే సజావుగా జరిగినందుకు కలెక్టర్లను ఆమె అభినందించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డీజీపీ జితేందర్, ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, పౌరసరఫరాల కమిషనర్ డీఎస్ చౌహాన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌తో విలేకరుల సమావేశం



**హైదరాబాద్, సెప్టెంబర్ 13, నవభూమి ప్రతినిధి-** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావుతో కలిసి విలేకరులతో మాట్లాడారు. హైదరాబాద్ తెలంగాణ భవన్ లో బుధవారం పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాజీ మంత్రులు జగదీష్ రెడ్డి, మహమూద్ అలీ,సబితా ఇంద్రారెడ్డి,ప్రశాంత్ రెడ్డిలతో కలిసి విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, బీఆర్ఎస్ నాయకుడు క్రిషాంక్ తదితరులు ఉన్నారు.

# కర్ణాటక ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మాల నారాయణరావుని మర్యాద పూర్వకంగా కలిసిన తెలంగాణ ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్





**ఖైరతాబాద్, నవంబర్ 13 (నవభూమి ప్రతినిధి ),** కర్ణాటక ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ మాల నారాయణ రావుని మెట్టు సాయికుమార్ చైర్మన్ ఫిషరీస్ తెలంగాణ మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. మత్స్య శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు అయినా ఫిష్ స్టాల్స్ పరిశీలన నిర్మాణం కోసం మత్స్య శాఖ ఇచ్చే రాయితీ గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడం జరిగింది... మత్స్యకారులకు లబ్ది చేకూర్చే ప్రతి విధానాన్ని తెలంగాణ లో.. హైదరాబాద్ లో నూతన ఫిష్ స్టాల్స్ కోసం ప్రతి పాదనలు ఏర్పాటు చేయాలి అని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది

# 21, 22 తేదీల్లో భారత రాష్ట్రపతి రెండు రోజులపాటు నగరంలో పర్యటించనున్న



**హైదరాబాద్, సెప్టెంబర్ 13, నవభూమి ప్రతినిధి-** ఈ నెల 21, 22 తేదీల్లో భారత రాష్ట్రపతి రెండు రోజులపాటు నగరంలో పర్యటించనున్న నేపథ్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. కార్యక్రమాన్ని సక్రమంగా, విజయవంతంగా నిర్వహించేందుకు మాన్యువల్ ప్రకారం తగిన ఏర్పాట్లు చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. బ్లూ బుక్ ప్రకారం ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను ఆమె ఆదేశించారు. పోలీసు శాఖ తగిన భద్రతా ఏర్పాట్లు, సరైన ట్రాఫిక్ మరియు బందోబస్త్ ప్రణాళికను రూపొందించాలి. అగ్నిమాపక శాఖ అవసరమైన సిబ్బందితో పాటు అన్ని వేదికల వద్ద తగిన అగ్నిమాపక ఏర్పాట్లు మరియు ఫైర్ టెండర్లను ఏర్పాటు చేయాలని ఆమె కోరారు. వైద్యారోగ్య శాఖ సహాయక సిబ్బందితో పాటు అర్హులైన వైద్యుల సేవలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఆర్అండ్‌బీ శాఖకు అవసరమైన బారికేడింగ్‌లు, ఇతర ఏర్పాట్లు చేయాలని, జీహెచ్ఎంసీ, పోలీసు శాఖల సమన్వయంతో రోడ్ల మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్రపతి బస చేసే స్థలం పరిసరాల పరిశుభ్రత ఉండేలా చూడాలని %హీూఖణ% శాఖను ఆదేశించింది. అన్ని వేదికల వద్ద అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని ఇంధన శాఖకు చెప్పారు.

డీజీపీ జితేందర్, హెూం స్పెషల్ చీఫ్ సెక్రటరీ రవిగుప్తా, స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్ అండ్ బీ వికాస్ రాజ్, డీజీ ఫైర్ సర్వీసెస్ నాగిరెడ్డి, ప్రిన్సిపల్ సెక్రటరీ బీ వెంకటేశం, డైరెక్టర్ ప్రొటోకాల్ వెంకట్ రావు, సీఐపీఆర్ హరీశ్, ఇతర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు







# నిజాంపేట్‌లో వాటర్ వర్క్స్ అధికారులు గ్రేటర్ కమిటీ,విల్లాలకు మంచినీటిని సరఫరా

- ప్రజలకు మాత్రం మంచినీటి సరఫరా చేయడంలో వాటర్ వర్క్స్ అధికారుల నిర్లక్ష్యం
- నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో వాటర్ వర్క్స్ అధికారులు కమర్షియల్ ఓకే, ప్రజలకు మంచినీళ్ళు నో: వాటర్ వర్క్స్ అధికారుల సమాధానం



**కుత్బుల్లాపూర్ నవంబర్ 13: (నవభూమి ప్రతినిధి )** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ వాటర్ బోర్డు డిప్యూటీ జనరల్ మేనేజర్ చంద్ర మోహన్ ను కలిసి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మంచి నీళ్లకు సంబందించిన అనేక సమస్యలను వివరించి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సమస్యల పై అనేక సార్లు పిర్యాదు చేసిన సిపిఐ మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అనేక అవకతవకలు జరుగుతున్నాయి అని పేద ప్రజలకు, వికర్ సెక్షన్ ఒక విదంగా, విల్లాలు, గ్రేటర్ కమ్యూనిటీకి ఒక విధంగా వాటర్ సప్లై జరుగుతుంది అని గుర్తుచేశారు. పేద ప్రజలు ఎక్కువగా వున్నా ప్రాంతాలలో నీళ్ల వినియోగం ఎక్కువ ఉంటుంది. అదే ధనికులు వుండే ప్రాంతాలలో నీళ్ల వినియోగం తక్కువగా ఉంటుంది అని అన్నారు. కానీ ఇక్కడ వాటర్ బోర్డు వారు ధనవంతులకు ఎక్కువ పేద ప్రజలకు తక్కువ నీళ్ల సప్లై చేస్తున్నారు అని ఏదేవ్వా చేశారు. నేను ఒక ఉదాహరణ చెపుతాను నిజాంపేట్ 33 వ డివిజన్ మదర్ తెరిసా విగ్రహం నుండి దాదాపు విజయ్ టింబర్ విల్ల వరకు ప్రతి సారి ఐదు గంటలు నీళ్ల సప్లై వస్తుంది అని అంటే దేనికి సాంకేతం అని ప్రశ్నిచ్చారు. అదే విధంగా గోదావరి నుండి వచ్చే నీళ్లకు సంబందించిన పనులు వెంటనే పూర్తి చేసి, అదే పేద ప్రజలు నివసించే ఇంద్రన్న కాలనీ, ఎన్టీఆర్ నగర్, సాయి నగర్, రాజీవ్ గాంధీ నగర్, ఇందిరమ్మ ఇల్లులు, రాజీవ్ గృహకల్ప, నిజాంపేట్ విలేజ్, జకర్నలిస్ట్ కాలనీ,లాంటి పేద ప్రజలు నివసించే ప్రాంతాలలో తప్పని సరిగా ప్రతి సారి రెండు గంటలు మంచి నీళ్ల సప్లై చేయాలనీ లేని పక్షంలో పైనా చేపిన పేద ప్రజలు నివసించే ప్రాంతాల వారిని సమీకటించి పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహిస్తాము అని హేచ్చరించారు. ఈ కార్యక్రమం లో కరుణాకర్ రెడ్డి, నారాయణ రెడ్డి, శ్రీరామ్ రెడ్డి, రవీందర్ రావు, ఆశీ యాదయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాలల దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 13, నవభూమి ప్రతినిధి-** స్వాంతత్ర్య సమరయోధులు, భారతదేశ ప్రథమ ప్రధానమంత్రి స్వర్గీయ జవహర్ లాల్ నెహ్రూ జయంతి (నవంబర్ 14) సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆ మహనీయుడికి నివాళులు అర్పించారు. నెహ్రూ జయంతిని పురస్కరించుకుని నిర్వహించే జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి బాలబాలికలు అందరికీ హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. నేటి బాలబాలికలే భావి భారత పౌరులని విశ్వసించి ప్రజా ప్రభుత్వం పాఠశాల విద్యా రంగంలో వినూత్నమైన మార్పులకు శ్రీకారం చుట్టిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాలకు విద్యను దూరం చేయరాదన్న చిత్తశుద్ధితోనే ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహిస్తున్నట్టు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు ప్రతి ఏటా రెండు యూనిఫామ్స్ అందించాలని, ఆ బాధ్యతను స్వయం సహాయక మహిళా సంఘాలకు అప్పగించడం జరిగింది. అలాగే పాఠశాలలకు ఉచిత విద్యుత్తు అందించే నిర్ణయం తీసుకున్నామని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. భావి భారత పౌరులను తయారు చేయడంలో భాగంగానే విద్యా రంగంలో సమూల మార్పులు చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. విద్యా సంస్కరణల్లో భాగంగా నిపుణులతో కూడిన విద్యా కమిషన్ ఏర్పాటు, ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు, కొత్త నియామకాలు అన్నీ నేటి పిల్లలకు బంగారు భవిష్యత్తు అందించాలన్న సంకల్పంలో భాగంగా చేపట్టామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలన్న లక్ష్యంతో ప్రతి నియోజకవర్గంలో ఏకీకృత గురుకుల పాఠశాలలకు శ్రీకారం చుట్టినట్టు పేర్కొన్నారు. పిల్లలు జాతి సంపదగా భావించి అందరూ వారి భవితవ్యానికి కృషి చేయాలని చెప్పిన నెహ్రూ ఆకాంక్షల మేరకు వారిని భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ముఖ్యమంత్రి కోరారు.

# భీమవరం మావుళ్ళమ్మ అమ్మవారిని దర్శించుకున్న కొలను శ్రీనివాస్ రెడ్డి







**కుత్బుల్లాపూర్-నవంబర్ 13: (నవభూమి ప్రతినిధి)** భీమవరం మావుళ్ళమ్మ అమ్మవారిని దర్శించుకుని తన అభిమాన నాయకుడు మాన్యశ్రీ శ్రీమన్ కొలన్ శ్రీనివాసరెడ్డి కొరకు ప్రసాదం అమ్మవారి చిత్రపటం తీసుకువచ్చి 11వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ఏలూరి సత్య నాని, పంగా శ్రీనివాసరావు తదితరుల సమక్షంలో అందజేసిన అందచేసిన 11వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభిమాని అల్లూరి లక్ష్మీపతిరాజు..నిజాంపేట్ వాసులు మాన్యశ్రీ శ్రీమాన్ శ్రీ కొలన్ శ్రీనివాస్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గిరీష్, రవి తదితరులు పాల్గొనడం జరిగింది. నిజాంపేట్ వాసులు చింతకింది వీరయ్య, రాములమ్మ దంపతుల కుమారుడి వివాహ ఆహ్వాన పత్రికను మాన్యశ్రీ శ్రీమాన్ కొలన్ శ్రీనివాస్ రెడ్డి కి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆశి సురేష్ పాల్గొనడం జరిగింది.

# విలేకరులపై దాడికి ప్రయత్నం చేస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి: ఎర్ర యాకన్న



**కుత్బుల్లాపూర్ -నవంబర్ 14:(నవభూమి ప్రతినిధి)** పేపర్లో వార్తలు రాస్తే ఇంటి వద్దకు వచ్చి బెదిరింపులకు పాల్పడుతున్న భూకబేదారులపై చర్యలు తీసుకోవాలని మాదిగ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర యాకన్నా డిమాం చేశారు. మంగళవారం జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నరసింహకి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నేటి సమాజంలో విలేకరులు భూ కబ్జాదారుల గురించి పేపర్లో వార్తలు రాయడంతో విలేకరుల ఇంటిపైకి దాడికి వ్యక్తం చేస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఎర్ర యాకన్న ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టియుడబ్లజే సీనియర్ జర్నలిస్టులు భూమి శ్రీనివాస్ రెడ్డి, మాదిగ జర్నలిస్టు పురం జాతీయ నాయకులు డప్పు రామస్వామి, మేడ్చల్ జిల్లా కన్వీనర్ జోగు వెంకట్, ఎమ్మార్పీఎస్ నాయకులు వల్లూరి బాబు తోపాటు పలువురు పాల్గొన్నారు

# క్రీడాకారిణికి ఆర్థికసాయం

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 13 నవభూమి** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని గాంధీనగర్ లో నివాసముండే పులిశెట్టి శృతి కర్రసాము లో జాతీయ స్థాయిలో మలేషియా లో జరిగిన పోటీలలో మొదటి స్థానం తో ప్రపంచ కప్ కు సెలెక్ట్ అయ్యింది.వాల్లది పేద కుటుంబం కావడంతో వెళ్ళలేక పోయింది.ప్రస్తుతం పంజాబ్ లో ఎన్ఐఎస్ కోచింగ్ కోసం డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్ తెలుసుకోని ఆ క్రీడాకారిణి కి 25000 రూ ఆర్థిక సహాయాన్ని బుధవారం అందజేశారు

# ర్యాపిడ్ ప్రశ్నలకు సమాధానాలు



**హైదరాబాద్, సెప్టెంబర్ 13, నవ భూమి ప్రతినిధి–** తెలంగాణలో ఎవరైనా స్టార్టప్‌లు పెట్టాలనుకుంటే ప్రతిపాదనలతో రండి.. మా ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు చూసుకుంటారు. రూలింగ్ పార్టీలు మారినంత మాత్రాన పాలసీలు మారవు... గతంలో 50 ఏళ్లు మా ప్రభుత్వమే రాష్ట్రంలో ఉంది.. ఎంతో చేస్తున్నా నేను వాట్సాప్ యూనివర్సిటీ ద్వారా ప్రచారం చేసుకోలేను.. అది నా ప్రతికూలత.. నేను ఇండిపెండెంట్‌గా జడ్పీటీసీ సభ్యుడు.. ఎమ్మెల్సీ అయ్యాను . నేను 2007లోనే ఒక రోజు ముఖ్యమంత్రి అవుతా అని చెప్పాను.. నాకు పలుమార్లు మంత్రి పదవి ఇవ్వచూపినా నేను తిరస్కరించాను. ఈరోజు గుర్తుపెట్టుకోండి. నా డిక్షనరీలో నాలుగు అంశాలు ఉన్నాయి. 1. ఫ్యూచర్ సిటీ.. 2. మూసీ పునరుజ్జీవనం.. 3. రీజినల్ రింగు రోడ్డు.. 4. రేడియల్ రోడ్లు... ఇవీ నా ప్రాధాన్య ప్రాజెక్టులు.. మా రాజకీయ వ్యవస్థ గురించి చెబుతున్నా.. తొలుత రాజీవ్ గాంధీ ప్రోత్సాహంతో ఎన్.జనార్దన్ రెడ్డి హైటెక్ సిటీకి చొరవ చూపారు.. చంద్రబాబు నాయుడు హైటెక్ సిటీని.. ఐటీ కంపెనీలను అభివృద్ధి చేశారు. రాజశేఖర్ రెడ్డి అవుటర్ రింగు రోడ్డు... ఎయిర్‌పోర్ట్.. ఐటీ, ఫార్మాలను ప్రోత్సహించారు.. ప్రతి ఒక్కరూ వాటిని కొనసాగించారు. కేసీఆర్, కేటీఆర్ ఎంతో కొంత చేస్తే వాటిని కొనసాగించడానికి నాకు ఇబ్బంది లేదు. మాకు రాజకీయంగా విభేదాలు ఉండొచ్చు... డెవలప్‌మెంట్‌లో విభేదాలు లేవు.. మూసీ పునరుజ్జీవనం అనేది తెలంగాణకు జీవనరేఖ.. మూసీ.. ఈసా.. గోదావరి.. కృష్ణాను అనుసంధానించే వ్యవస్థ... మేం ప్రపంచంతో పోటీ పడుతున్నాం.. ఇప్పటికే 11 నెలలు పూర్తయ్యాయి.. మరో తొమ్మిది సంవత్సరాల్లో అన్ని పూర్తి చేస్తాం.. రాష్ట్రంలో 1994 నుంచి 2004 వరకు టీడీపీ.. చంద్రబాబు నాయుడు పార్టీ, 2004 నుంచి 2014 వరకు వైఎస్సార్.. కాంగ్రెస్ ప్రభుత్వం.. 2014 నుంచి 2023 వరకు కేసీఆర్ ప్రభుత్వం.. అంతా రెండుసార్లు వచ్చారు.. మరోసారి కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది. వాటన్నింటిని పూర్తి చేస్తాం.. మోదీ ఐస్..నైస్ ఫార్మూలాతో ఉన్నారు.. ఐస్ అంటే ఇన్‌కంట్యాక్స్... సీబీఐ... ఈడీ.. నైస్ అంటే నార్కొటిక్స్.. ఇన్‌కంట్యాక్స్.. సీబీఐ.. ఈడీ... మోదీ ఫార్మూలా గుజరాత్.. నాన్ గుజరాత్‌నే.. ఆట నిబంధనలు మారాలంటున్నా... మోదీ.. బీజేపీ ఆట నిబంధనలు మార్చారు.. సిద్ధాంతపరమైన ఎన్నికలు పోయాయి... రైట్.. లెఫ్ట్.. సోషలిజం ఎటుపోయాయి.. హిందూయిజం అంటే ఇతర మతాలను వ్యతిరేకించడం కాదు. హిందూయిజం అంటే అందరినీ కలుపుకొని పోవడం.. ప్రతి వైరస్‌కు కొంత కాలానికి ఔషధం వస్తుంది. మోదీ వైరస్‌కు మేం ఔషధం తయారు చేస్తాం.. కొవిడ్ వచ్చి పోయింది.. కొన్ని రాష్ట్రాల్లో ముందుగా మార్పు వస్తుంది.. కొన్నింటిలో లేటుగా వస్తుంది..

మోదీ క్యాబినెట్‌లో ఒక్క ముస్లిం అయినా ఉన్నారా..? 15 శాతం జనాభా ఉన్న వారికి ఒక్క కుర్చీ ఇవ్వరా..? మేం ఒక్కటో రెండో పదవులు ఇస్తే వ్యతిరేక ప్రచారం చేస్తున్నారు.. ముస్లింలకు కాంగ్రెస్ అన్నీ చేస్తుందని ప్రచారం చేస్తున్నారు.. ముస్లింలు, క్రిస్టియన్లు ఈ దేశ జనాభా కారా.? భాగస్వాములు కారా..? దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనలేదా..? ఇప్పుడు నేను ఒక్క మాట మాట్లాడితే రేపు సోషల్ మీడియాలో రేవంత్ రెడ్డి ముస్లిం, క్రిస్టియన్లకు సీట్లు ఇవ్వమన్నాడు.. ఆయన హిందువులకు వ్యతిరేకం అని ప్రచారం చేస్తారు.. ఇది ఎక్కువ రోజులు నడవదు... తెలుగు ప్రజలు ఐటీ, ఫార్మాలో ప్రసిద్ధులు.. ఔషధ ఉత్పత్తిలో 35 శాతం తెలంగాణ, హైదరాబాద్ చేస్తోంది. ఇప్పుడు మేం టూరిజం, మౌలిక వసతులపై దృష్టి పెడుతున్నాం.. తెలంగాణను నెంబర్1 గా మార్చాలనుకుంటున్నాం. అందుకే మౌలిక వసతులు సృష్టిస్తున్నాం.. అందుకే తెలంగాణ రైజింగ్.. ఇది గుజరాత్ మోడల్‌కు ప్రత్యామ్నాయం.. మేం అందరికీ అవకాశాలు ఇస్తాం, కాంగ్రెస్‌లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాంగ్రెస్ అధ్యక్షుడు కాగలరు. ఖర్గే అందుకు ఉదాహరణ.. రైతు బిడ్డ ముఖ్యమంత్రి కాగలడు.. అది రేవంత్ రెడ్డి.. కాంగ్రెస్‌తోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుంది. దేశ రాజకీయాలు నాశనం అయ్యాయంటే ఎలా.. వాటిని బాగు చేయాలి.. ఏదైనా మన మైండ్ సెట్‌లో ఉంటుంది. యువత బాధ్యత తీసుకోవాలి.. ఎన్నికల రోజు హాలి డే గా తీసుకొనే వారికి ప్రశ్నించే హక్కు లేదు.. అంతా యువత చేతిలో ఉంది. నేను పది నెలల్లో 50 వేల ఉద్యోగాలు ఇచ్చా. గత పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వలేదు. మేం రూ.18 వేల కోట్లు రైతులకు రుణమాఫీ చేశాం.. నేను రాజకీయాల్లో కొంత చేయడానికి వచ్చా.. 18 ఏళ్లలో ఎటువంటి అనుభవం లేకుండా ముఖ్యమంత్రి అయ్యా. చంద్రబాబు నాయుడు సహకరిస్తే ఏడాదిలోనే కాంగ్రెస్ నుంచి ప్రధానమంత్రి వస్తారు. బీజేపీ సాధించింది ఏం లేదు.. 96 శాతం హిందువులున్న హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ గెలిచింది. హర్యానాలో కాంగ్రెస్ ఓటమికి కొన్ని కారణాలు ండొచ్చు.. కశ్మీర్‌లో శాంతియుత వాతావరణం కావాలనే అక్కడి ప్రజలు బీజేపీని ఓడించారు. తెలంగాణ ప్రజలు ఆలోచించి ఓటు వేశారు. తెలంగాణ సామాజిక న్యాయానికి.. పోరాటాలకు మారు పేరు. భద్రాచలంలో పెద్ద రామమందిరం ఉంది. అది మాకు గర్వకారణం.. మోదీ, అమిత్ షా వచ్చి భద్రాచలం దర్శించుకుంటే నేను అయోధ్య మందిరం వెళ్లి దర్శించుకుంటా.. ఏపీ, తెలంగాణ మధ్య సాగు నీరు.. ఇతర రాష్ట్ర విభజన సమస్యలున్నాయి.. మేం వాటిని పరిష్కరించుకోవాలనుకుంటున్నాం. ప్రపంచంలో ఐటీ, ఫార్మాలో మేం ఉన్నాం.. మా సమస్యలపై ఇక్కడ పంచాయతీ పెట్టాలనుకోవడం లేదు. ఏబీవీపీ కమిట్‌మెంట్ ఫర్ ద నేషన్.. టీడీపీ కమిట్‌మెంట్ ఫర్ డెవలప్‌మెంట్ అండ్ వెల్ఫేర్.. కాంగ్రెస్ సోషల్ జస్టిస్... వాటితోనే ఇక్కడికి వచ్చా., పవర్ షేరింగ్.. ప్రాఫిట్ షేరింగ్ ఇతర రాష్ట్రాల కాంగ్రెస్ యూనిట్లు తెలంగాణ కాంగ్రెస్ నుంచి నేర్చుకోవాలి, లి కుల గణన తెలంగాణ కాంగ్రెస్ నుంచి నేషనల్ కాంగ్రెస్ యూనిట్ తెలుసుకోవాలి. రాష్ట్రాలు విభజించాల్సిన అవసరం లేదు.. చేయాలనుకుంటే ఉత్తరప్రదేశ్‌ను మూడుగా చేయొచ్చు.. 80 ఎంపీ సీట్లున్నాయి. చిన్న రాష్ట్రాలతో అభివృద్ధి, సంక్షేమం సాధ్యం. చిన్న, చిన్న అంశాలకే ఉదాహరణకు మరమ్మతులకు సంబంధించి రూ.20 వేల ఫైల్ నా దగ్గరకు వస్తోంది.. ప్రభుత్వ వ్యవస్థలో ఇది మారాలి.. థింక్ గ్లోబల్.. యాక్ట్ లోకల్.. దాని ప్రకారం గ్లోకల్ కావాలి... హార్డ్ వర్క్ స్వభావం వలనే పెద్ద పెద్ద ఇన్ ఫ్రా కంపెనీలు హైదరాబాద్ వస్తున్నాయి.. అమితాబ్ బచ్చన్, షారూఖ్ ఖాన్, విరాట్ కోహ్లీ.. దీపికా పదుకొణ్ ను చూడడానికి ప్రజలు వస్తారు. ఓట్లు వేయరు.. ఓట్లు వేసే వారు వేరు

# హైదరాబాద్ జిల్లాలో జెఏసీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నాము

**ఖైరతాబాద్ నవంబర్ 13 (నవభూమి ప్రతినిధి)** వికారాబాదులో జరిగిన దాడిని తెలంగాణ ఉద్యోగులు, గజెట్టెడ్ ఆఫీసర్లు, ఉపాధ్యాయులు, పెన్షనర్సు, కార్మికులు, కాంట్రాక్టు ఔట్సోర్స్ ఉద్యోగుల హైదరాబాద్ జిల్లాలో జెఏసీ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామువికారాబాదులో జరిగిన దాడిని తెలంగాణ ఉద్యోగులు, గజెట్టెడ్ ఆఫీసర్లు, ఉపాధ్యాయులు, పెన్షనర్సు, కార్మికులు, కాంట్రాక్టు ఔట్సోర్స్ ఉద్యోగుల హైదరాబాద్ జిల్లాలో జెఏసీ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నాము విధి నిర్వహణలో ఉన్న వికారాబాద్ కలెక్టర్ శ్రీ ప్రతీక జైన్ ఐఏఎస్ ని, అడిషనల్ కలెక్టర్ శ్రీ లింగయ్య నాయక్ ని మరియు కొడంగల్ డెవలప్మెంట్ అథారిటీ యొక్క ప్రత్యేక అధికారి శ్రీ వెంకట్ రెడ్డి, కలెక్టర్ సి సి. నరేందర్ . నాలుగో తరగతి ఉద్యోగులను, డ్రైవర్స్ పైన మరియు ఇతర ఉద్యోగుల మీద రైతుల పేరు మీద తేది:: 11.11.2024 న వికారాబాదులో జరిగిన దాడిని తెలంగాణ ఉద్యోగులు, గజెట్టెడ్ ఆఫీసర్లు, ఉపాధ్యాయులు, పెన్షనర్సు, కార్మికులు, కాంట్రాక్టు ఔట్సోర్స్ ఉద్యోగుల హైదరాబాద్ జిల్లాలో జెఏసీ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామనితెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ ఎం హుస్సేనీ (ముజీబ్) నాయకత్వములో జరిగిన జిల్లా సమావేశములో సభ్యులు శ్రీ విక్రమ్ కుమార్, శ్రీ ఎం బి కృష్ణ యాదవ్, శ్రీ గండూరి వెంకట్, శ్రీ కే శ్రీకాంత్, శ్రీ సత్యనారాయణ, శ్రీ కే ఆర్ రాజ్ కుమార్, శ్రీ కుర్రాడి శ్రీనివాస్, శ్రీ ఖాలెద్ అహ్మద్, శ్రీ మోకీమ్ ఖురేషి తదితరులు అన్నారు దీనికి నిరసనగా దోషులను బేషరతుగా శికిందాలని కోరుతూ హైదరాబాద్ జిల్లాలో కలెక్టరేట్ వద్ద హైదరాబాద్ తెలంగాణ ఉద్యోగుల జెఏసి ( టి జి ఈ జేఏసి)నాయకత్వంలో భోజన విరామ సమయంలో నిరసన చేపడతామని, విధులు నిర్వహిస్తున్న అధికారుల మీద దాడులు చేయడం హేయమైన చర్యని దానికి హైదరాబాద్ జిల్లా తెలిపారు



# శ్రీనివాస్ నగర్ బస్తీ వ్యవస్థాపకుడు రాజలింగం మృతి తీరని లోటు





**కుత్బుల్లాపూర్ - నవంబర్ 13: (నవభూమి ప్రతినిధి)** శ్రీనివాస్ నగర్ బస్తి వ్యవస్థాపకులు డి రాజలింగం మరణం ప్రజలకు తీరని లోటు కాంగ్రెస్ నాయకులు టిసిఎస్ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ జగద్గిరిగుట్ట శ్రీనివాస్ నగర్ బస్తీ వ్యవస్థాపకులు డి రాజలింగం గౌడ్ 75 గుండెపోటుతో అకాల మరణం చెందినారు గత 40 సంవత్సరాల నుండి శ్రీనివాస్ నగర్ మీసేవ ప్రాంతంలో నివసిస్తూ ప్రజల అవసరాలను అభివృద్ధిలో భాగస్వాములై అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు కల్లుగీత కార్మికులను సమీకరించి శ్రీనివాస్ నగర్ లో కళ్ళు గీత సహకార సంఘాన్ని ఏర్పాటు చేయడంలో ప్రధాన పాత్ర పోషించారని కల్లుగీత సహకార సంఘం అధ్యక్షులు గుడ ఐలయ్య గౌడ్అన్నారు వీరి మరణం తీరనిలోటని వారి కుటుంబానికి సంతాపాన్ని మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మ గారు కల్లుగీత సహకార సంఘం సంఘం డైరెక్టర్స్ విటల్ గౌడ్ అంజన్ గౌడ్ డి సాయి గౌడ్ మహేష్ గౌడ్ సుభాష్ నగర్ టిసిఎస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ బస్తీ ప్రముఖులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు

# తెలంగాణ ఉద్యమ నాయకుడు డి శంకర్ మరణం పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం



**హైదరాబాద్, సెప్టెంబర్ 13, నవభూమి ప్రతినిధి-** తెలంగాణ ఉద్యమ నాయకుడు డి శంకర్ మరణం పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేసిన - లితెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ జి .నిరంజన్ 1969 తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర వహించిన ఉద్యమ నాయకుడు డి.శంకర్ నిన్న పరమపదించడం తీవ్రమైన మనస్థాపానికి గురిచేసిందన్నారు. ఆయన తొలిదశ, మలిదశ తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర వహించి అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించారు. ఆయన మరణం తెలంగాణకు, ఉద్యమకారులకు తీరని లోటు. ఆయన జాతీయ నాయకులు క్రీస్తుశేషులు శరద్ యాదవ్ కు అత్యంత సన్నిహితులు. భగవంతుడు ఆయన ఆత్మకు శాంతి ప్రసాదించాలని ఆయన కుటుంబానికి ఈ లోటును తట్టుకునే శక్తిని ప్రసాదించాలని ఆయన ప్రార్థించారు.

# నేడు పట్నం కుటుంబ సభ్యుల పరామర్శ

**హైదరాబాద్, సెప్టెంబర్ 13, నవభూమి ప్రతినిధి-** కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ని పోలీసులు ఈరోజు ఉదయం అక్రమంగా అరెస్టు చేసిన సందర్భంగా.. లిబీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ లి ఈరోజు మధ్యాహ్నం 3:30 గంటలకు జూబ్లీహిల్స్ లోని నరేందర్ రెడ్డి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శిస్తారు.



# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన బాలాపూర్ మైనారిటీ గురుకుల కళాశాల విద్యార్థులు

■ **రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన బాలాపూర్ మైనారిటీ గురుకుల కళాశాల విద్యార్థులు**




**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి-** క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దారుడ్యానికి దోహదం పోటీలకు విద్యార్థులు ఎంపిక కావడంఅభినందనీయం,మైనారిటీ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ హెమ్మిడి శ్రీనివాసులు తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల బాలాపూర్ బాయ్స్-1 ( ఎస్ జి ఎఫ్ ) స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరగనున్న రాష్ట్రస్థాయి ఆటల పోటీలకు బాలాపూర్ మైనారిటీ గురుకుల కళాశాల విద్యార్థులు ఎంపిక కావడం అభినందనీయమని ప్రిన్సిపాల్ శ్రీనివాసులు అన్నారు. ఈ సందర్భంగా పోటీలలో చక్కని ప్రతిభ కనబరిచిన ఎం.డి.ఖాజా పాషా, కబడ్డీ, ఎం.డి.అఫాన్, హ్యాండ్ బాల్, ఎం.డి. జక్రియా, హ్యాండ్ బాల్, ఎం.డి. షయాన్, పుట్ బాల్ లలో సెలెక్ట్ అయిన విద్యార్థులను అభినందించారు. లిఫిజికల్ డైరెక్టర్ గణేష్లి విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను గుర్తించి వాళ్ళ నైపుణ్యాన్ని వెలికితీయడంలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. క్రమశిక్షణతో కూడిన శిక్షణ ఇచ్చి విద్యార్థులను క్రీడా పోటీలలో ఏ విధంగా ఆడాలో సూచించి విద్యార్థులను గెలుపుకు బాటలు వేసినారన్నారు. అంతేకాకుండా రాష్ట్ర పోటీలలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరుస్తారని, ఆ తర్వాత జరగబోయే జాతీయ స్థాయి పోటీలకు కూడా మా విద్యార్థులు ఎంపిక అవుతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. క్రీడలు మానసిక ఆనందాన్ని, శారీరక దారుఢ్యాన్ని పెంచుతాయని అన్నారు. జీవితంలో అనుకున్న లక్ష్యాలకు చేరుకోవడానికి క్రీడలు ఎంతో సహకరిస్తాయన్నారు. విద్యార్థులను ప్రోత్సహిస్తూ అన్ని రంగాల్లో ముందుకు నడుపుతున్నామని చెప్పారు. ఈ క్రీడా పోటీలలో సాధించిన విజయాలకు ఫిజికల్ డైరెక్టర్ గణేష్ ని, విద్యార్థులను ఆయన అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# మర్రిగూడ మండల కేంద్రంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన మాజీ మంత్రి హరీష్ రావు



**హైదరాబాద్, సెప్టెంబర్ 13, నవభూమి ప్రతినిధి-** గత సంవత్సరం నల్గొండ జిల్లాలో నాలుగు లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగితే ఈ సంవత్సరం కృష్ణా నదిలో పుష్కలంగా నీళ్లు రావడం వల్ల ఐదున్నర లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగింది. సాగు పెరిగిన కారణంగా నల్గొండ జిల్లాలో ఏడున్నర మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని ప్రభుత్వం అంచనా వేసింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల మూడు లక్షల మెట్రిక్ టన్నులు కూడా కొనుగోలు చేసే పరిస్థితి నల్గొండ జిల్లాలో లేదు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ధాన్యం దళారుల పాలయింది. సకాలంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయలేక, గన్నీ బస్తాలు అందించలేక రైతులను ఇబ్బంది పెడుతున్నారు. రైతులు రూ .1800లకు క్వింటాల్ చొప్పున దళారులకు అమ్ముకునే పరిస్థితి ఏర్పడింది. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ ఇస్తున్నామని తప్పుడు ప్రచారం చేసుకుంటున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నేను అడుగుతున్నాను ఎన్నికల ముందు బాండ్ పేపర్ రాసి రైతులకు 500 బోనస్, 15000 రైతుబంధు ఇస్తానని చెప్పి మాట తప్పవా లేదా? రైతుల వడ్ల లోడ్ ఎత్తమంటే మహారాష్ట్రకు నోట్లో కట్టల లోడ్ ఎత్తుతున్నాడు ముఖ్యమంత్రి. నల్గొండ జిల్లాలో 9,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తే, 200 కోట్లు రైతులకు చెల్లించాల్సి ఉంటే అందులో 50 కోట్లు మాత్రమే చెల్లించారు. రైతులకు సకాలంలో డబ్బులు అందించే పరిస్థితిలో ప్రభుత్వం లేదు. వడ్లకు మద్దతుధర వస్తలేదని రైతులు మిర్యాలగూడలో రాస్తారోకో చేసిన పరిస్థితి. కొన్న వడ్లకు కూడా విపరీతంగా తరుగు పెట్టి రైతులను తీవ్ర ఇబ్బంది పెడుతున్నది కాంగ్రెస్ ప్రభుత్వం. నిన్న జగిత్యాల జిల్లా పర్యటనలో అక్కడి రైతులని అదిగితే ఒక కిలో సన్నవడ్లు కూడా కొనలేదని చెప్పారు. ఇప్పటివరకు నల్గొండ జిల్లాలో కూడా ఒక కిలో సన్న వడ్లను కొనలేదు. సన్న వడ్లను కొనే వ్యవస్థ ఏర్పాటు చేయడంలో ప్రభుత్వ విఫ్లమైంది. ముఖ్యమంత్రికి ఈ మధ్య మద్యం అమ్మకంపై ప్రేమ ఎక్కువైంది. వడ్లు కొనకపోతే అధికారులను మిల్లర్లను ఎందుకు కొనట్లేదని అడగడం లేదు కానీ. మందు తక్కువ అమ్మిన ఎక్సైజ్ అధికారులకు మెమోలు ఇస్తున్నారు. మందు అమ్మకాల టార్గెట్ పెట్టి జనాలకు మందు ఎక్కువ తాగించి ఆదాయం పెంచాలని ఒత్తిడి చేస్తూ మెమోలిస్తూ ట్రాన్స్ఫర్లు చేస్తున్నారు. 25 మంది సర్కిల్ ఇన్స్పెక్టర్లకు మెమో జారీ చేశారు. తెలంగాణను తాగుబోతుల తెలంగాణ చేయాలని రేవంత్ రెడ్డి చూస్తున్నాడు. ప్రజల ప్రాణాలు పోయినా పర్వాలేదు కానీ మద్యాన్ని ఏరులై పారిస్తామని కంకణం కట్టుకున్నాడు. తెలంగాణలో ఆడబిడ్డలకు 2500 రూపాయలు ఇస్తానని ఎన్నికల హామీ ఇచ్చావు కానీ విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు చేసి మహిళల పుస్తెల్లు తెంపుతున్నావ్. మహిళలకు లక్ష కోట్ల వడ్డీ లేని రుణమిస్తామని చెప్పి మోసం చేసావ్. వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం మహిళలకు అందజేయడం లేదు. భర్తలకు మద్యం తాగించి ఇల్లు గుల్ల చేయాలని చూసి మహిళలను ఇబ్బంది పెడుతున్నావ్. ముఖ్యమంత్రి ప్రజల గురించి కాకుండా పైసల గురించి మాత్రమే ఆలోచిస్తున్నాడు. రైతులకు పెట్టుబడి సాయం అందిందా లేదా రుణమాఫీ జరిగిందా లేదా సకాలంలో బోనస్ అందించారా లేదా, కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేశారా లేదా అనే సోది లేదు. రాష్ట్రంలో 90 లక్షల మెట్రిక్ టన్నులు కొంటామని ప్రభుత్వం ప్రకటించింది కానీ ప్రభుత్వ పరిస్థితి చూస్తుంటే 40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కూడా కొనే పరిస్థితి లేదు. పక్క రాష్ట్రం నుంచి దళారుల వచ్చి తెలంగాణలో రైతుల వద్ద తక్కువ రేటుకు ధాన్యాన్ని కొంటున్నారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి మీద ఒట్టు పెట్టి రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని మోసం చేసావ్. రేవంత్ రెడ్డి రాజ్యంలో రైతులు దుఃఖపడుతున్నాడు. ధాన్యం కొనుగోలులోనే కాదు పత్తి కొనుగోలు విషయంలోనూ ప్రభుత్వం తీవ్రంగా విఫలమైంది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 15000 రూపాయల రైతుబంధు రైతులకు ఇవ్వాలని బిఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం.

# నవాబుపేట్ నూతన మార్కెట్ కమిటీ చైర్మన్‌గా రాథోడ్ గీతా సింగ్, నియామక పత్రాలు అందజేసిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

**వికారాబాద్ నవంబర్ 13 నవభూమి జిల్లా ప్రతినిధి-** వికారాబాద్ జిల్లాలోని చేవెళ్ల నియోజకవర్గం: నవబుపేట్ మార్కెట్ కమిటీ పాలకవర్గం నియామకం జరిగింది ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది, నవాబుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ గా రాథోడ్ గీత సింగ్ గారు మరియు వైస్ చైర్మన్ గా మాలీసు బల్వంత్ రెడ్డిలి %జూ%నియమితులయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ గీత సింగ్ మరియు పాలక మండలి సభ్యులు బుధవారం ఆయన స్వగ్రామంచించల్ పేట్ నియామక పత్రాలు శాసనసభ్యులు కాలే యాదయ్య అందజేశారు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ రాథోడ్ గీత సింగ్ మాట్లాడుతూ నవాబుపేట్ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా నియమించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

# ప్రజా ప్రభుత్వం నిర్వహించనున్న సెమీ క్రిస్మస్ వేడుకలు





**హైదరాబాద్, సెప్టెంబర్ 13, నవభూమి ప్రతినిధి-** డిసెంబర్ 25 న క్రిస్మస్ పర్వదినం పండుగ ను పురస్కరించుకొని ప్రజా ప్రభుత్వం నిర్వహించనున్న సెమీ క్రిస్మస్ వేడుకలకు సంబంధించి ఏర్పాట్లు నిర్వహణ, మరియు కమిటీ ఏర్పాటుపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలోని తన కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు. క్రిస్మస్ సెలబ్రేషన్ నిర్వహణపై రాష్ట్రస్థాయి కమిటీతో పాటు ప్రతి నియోజకవర్గంలో నిర్వహించే వేడుకలకు సంబంధించి కూడా కమిటీలు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జిహెచ్ఎంసిలో కూడా వేడుకల నిర్వణకు సంబంధించి కమిటీలు ఏర్పాటు చేయాలని చెప్పారు. కమిటీల ఏర్పాటు తర్వాత వేడుకల నిర్వాహణకు సంబంధించిన పూర్తి యాక్షన్ ప్లాన్ తో రావాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో మైనార్టీ వెల్ఫేర్ స్పెషల్ సెక్రటరీ తాఫ్సీద్ ఇక్బాల్, మైనార్టీ వెల్ఫేర్ కమిషనర్ యాస్మిన్, క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ ఎండి సబిత, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రెటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# అన్యాయాన్ని ఎదిరిస్తే నా గొడవకు సంతృప్తి..కాళోజీకి నివాళి




**హైదరాబాద్, సెప్టెంబర్ 13, నవభూమి ప్రతినిధి-** అన్యాయాన్ని ఎదిరిస్తే నా గొడవకు సంతృప్తి... అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తిప్రాప్తి... అన్యాయాన్ని ఎదిరించిన వాడే నాకు ఆరాధ్యుడని ప్రకటించిన ప్రజా కవి కాళోజి నారాయణరావు నిత్య స్మరణీయుడని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు.. కాళోజి నారాయణరావు వర్ధంతిని పురస్కరించుకొని ఢిల్లీలోని తన అధికారిక నివాసంలోకాళోజి నారాయణరావు చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి, కాంగ్రెస్ నేత రోహిన్ రెడ్డి పాల్గొన్నారు

# పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని వినతి

**రామకృష్ణాపూర్ నవంబర్ 13 నవభూమి-** పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని కోరుతూ క్యాతనపల్లి మున్సిపాలిటీ కమిషనర్ రాజుకు సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆ సంఘం అధ్యక్షుడు,న్యాయవాది రాజలింగు మోతె మాట్లాడుతూ 25వేల పైచిలుకు ఓటర్లు ఉన్న మున్సిపాలిటీలో కనీసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేకపోవడం వలన ఈ ప్రాంత ప్రజల ప్రజాఆరోగ్యం ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తంచేశారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన

# బాలాపూర్ మైనారిటీ గురుకుల కళాశాల విద్యార్థులు



ఫిజికల్ డైరెక్టర్ ఎమ్మే గణేష్

**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి-** క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దారుడ్యానికి దోహదం పోటీలకు విద్యార్థులు ఎంపిక కావడంఅభినందనీయం మైనారిటీ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ హెమ్మిడి శ్రీనివాసులు లితెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల బాలాపూర్ బాయ్స్-1 ( ఎస్ జి ఎఫ్ ) స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరగనున్న రాష్ట్రస్థాయి ఆటల పోటీలకు బాలాపూర్ మైనారిటీ గురుకుల కళాశాల విద్యార్థులు ఎంపిక కావడం అభినందనీయమని ప్రిన్సిపాల్ శ్రీనివాసులు అన్నారు. ఈ సందర్భంగా పోటీలలో చక్కని ప్రతిభ కనబరిచిన ఎం.డి.ఖాజా పాషా, కబడ్డీ, ఎం.డి.అఫాన్, హ్యాండ్ బాల్, ఎం.డి. జక్రియా, హ్యాండ్ బాల్, ఎం.డి. షయాన్, ఫుట్ బాల్ లలో సెలెక్ట్ అయిన విద్యార్థులను అభినందించారు. లిఫిజికల్ డైరెక్టర్ గణేష్‌లి విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను గుర్తించి వాళ్ళ నైపుణ్యాన్ని వెలికితీయడంలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. క్రమశిక్షణతో కూడిన శిక్షణ ఇచ్చి విద్యార్థులను క్రీడా పోటీలలో ఏ విధంగా ఆడాలో సూచించి విద్యార్థులను గెలుపుకు బాటలు వేసినారన్నారు. అంతేకాకుండా రాష్ట్ర పోటీలలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరుస్తారని, ఆ తర్వాత జరగబోయే జాతీయ స్థాయి పోటీలకు కూడా మా విద్యార్థులు ఎంపిక అవుతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. క్రీడలు మానసిక ఆనందాన్ని, శారీరక దారుఢ్యాన్ని పెంచుతాయని అన్నారు. జీవితంలో అనుకున్న లక్ష్యాలకు చేరుకోవడానికి క్రీడలు ఎంతో సహకరిస్తాయన్నారు. విద్యార్థులను ప్రోత్సహిస్తూ అన్ని రంగాల్లో ముందుకు నడుపుతున్నామని చెప్పారు. ఈ క్రీడా పోటీలలో సాధించిన విజయాలకు ఫిజికల్ డైరెక్టర్ గణేష్ ని, విద్యార్థులను ఆయన అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## అంధులలో అక్షర జ్యోతిని వెలిగించిన

# గొప్ప సంఘసంస్కర్త వాలంటిన్ హాయ్

■ **ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

**కుత్బుల్లాపూర్,- నవంబర్ 13:(నవభూమి ప్రతినిధి)** సుభాష్ నగర్ డివిజన్ లూయిస్ బ్రెయిలీ భవనం నందు వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ డిజేబుల్డ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలెంటిన్ హాయ్ జయంతి వేడుకలకు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై వాలెంటిన్ హాయ్ చిత్రపటానికిజ్యోతిప్రజ్వలనతోకార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ సమాజంలో అంధుల పట్ల జరుగుతున్న వివక్షతకు చలించి వారి కోసం 1784లో ప్రపంచంలోనే మొట్టమొదటి అంధ పాఠశాలను ఏర్పాటు చేసిన గొప్ప సంఘ సంస్కర్త "వాలెంటిన్ హాయ్" అని అన్నారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు నా దృష్టికి తీసుకువస్తూ సమస్యల పరిష్కారానికి "వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ డిజేబుల్డ్" సంఘ సభ్యులు చేస్తున్న కృషి అభినందనీయం. రానున్న రోజుల్లో కూడా "వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ డిజేబుల్డ్" సంఘం సభ్యులకు నా మద్దతు ఎప్పుడు ఉంటుందన్నారు. అనంతరం పలువురు అంధులు, వికలాంగులకు ఎమ్మెల్యే గారి చేతులమీదుగా బహుమతులను ప్రధానం చేశారు.అనంతరం వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ డిజేబుల్డ్ సంఘ సభ్యులు మాట్లాడుతూ "ప్రజా సంక్షేమం కోసం నేనున్నానంటూ ఎప్పుడూ ముందుండే నాయకులు, కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు అని అన్నారు. దివ్యాంగుల బస్ పాస్ కోసం అసెంబ్లీలో మొట్టమొదటిసారి మాట్లాడిన నాయకులు మన ఎమ్మెల్యే గారు అని అన్నారు. అదేవిధంగా సూరారం కాలనీకి బస్సు సర్వీసులను పునఃప్రారంభించాలని కోరగా వెంటనే స్పందించి బస్సు సర్వీసులను పునఃప్రారంభించేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశారన్నారు. మా వెంటే ఉంటూ మా సంక్షేమానికి కృషిచేసే ఎమ్మెల్యే గారి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలన్నారు. ఎంఎంఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, నాయకులు పెద్ద వెంకటస్వామి, గుబ్బల లక్ష్మీనారాయణ, ప్రభాకర్, ఇస్మాయిల్, జావిద్, మధు, వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ డిజేబుల్డ్ సంఘ అధ్యక్షులు అంజయ్య, ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు యాదయ్య యాదవ్, సభ్యులు దేవి, శేఖర్, ఆంజనేయులు, సత్యం, వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.













## ఆర్యవైశ్య కార్తీక వనభోజనాలకు రావాలని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ఆహ్వానం



**కుత్బుల్లాపూర్ -నవంబర్13: (నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ని నిజాంపేట్ మునిసిపల్ కార్పొరషన్ కు చెందిన ఆర్యవైశ్యల సంఘ సభ్యులు డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ గారిని కలిసి ఈ నెల 17, ఆదివారం జరిగే ఆర్యవైశ్య కార్తీక వనభోజనాలకు రావాలని ఆహ్వానించారు .. ఈ కార్యక్రమంలో అల్లాడి మహేష్ గుప్తా, వెంకటేష్, రాజేందర్, పవన్, సతీష్ తదితరులు పాల్గొన్నారు

## కాసాని జ్ఞానేశ్వర్ కుమారుని వివాహ విందు వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్





**కుత్బుల్లాపూర్ -నవంబర్ 13:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లిలోని కాసాని కన్వెన్షన్ లో ఈరోజు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ ఎమెల్సీ కాసాని జ్ఞానేశ్వర్ కుమారుని వివాహ విందు వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ . ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు , ఎమ్మెల్యే కేపీ వివేకానంద ,స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు

## నేడే గండి మైసమ్మ చౌరస్తాలో బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం

**కుత్బుల్లాపూర్- నవంబర్ 13:(నవభూమి ప్రతినిధి)** దుండిగల్ మున్సిపాలిటీ ముఖ్య కార్యకర్త సమావేశం గురువారం జరుగుతుందని మున్సిపల్ బిజేపి అధ్యక్షులు మల్లేష్ యాదవ్ తెలిపారు గడ్డిమైసమ్మ చౌరస్తా బిజేపి మున్సిపాలిటీ లోసభ్యత్వ నమోదు కార్యక్రమం ఇప్పటివరకు జరిగిన సభ్యత వివరాల గురించి మున్సిపాలిటీలోని నాయకులు కార్యకర్తలు ఇప్పటివరకు జరిగిన సభ్యత వివరాలతో రాగలరు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎస్ మల్లారెడ్డి హాజరవుతారని మల్లేష్ తెలిపారు.

## మధుయాష్కి గౌడు ఫోటో ఫ్రేమును అందజేసిన గోపాల్ ముదిరాజ్





**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి-** ఈరోజు టి పి సి సి ప్రచార కమిటీ చైర్మన్ ఎల్బీనగర్ ఇన్చార్జ్ మధు యాష్కి గౌడ్ ను చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మధు యాష్కి గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి వారి ఫోటోని జ్ఞాపకం అందజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో సుబ్బారు సందీప్ కుమార్ సంతోష్ పల్లెల శ్రీనివాస్ రెడ్డి నోముల రవీందర్ గౌడ్ జక్క సందీప్ మరియు జర్నలిస్ట్ పూల నాగరాజు మొదలగువారు పాల్గొని శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేసినారు

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో కలిసి ఎంపీ వద్దిరాజు,మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి నివాసానికి



**హైదరాబాద్, సెప్టెంబర్ 13, నవభూమి ప్రతినిధి-** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావుతో కలిసి కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి కుటుంబ సభ్యులకు కొండంత అండగా ఉంటామని భరోసానిచ్చారు.నగరంలోని కేబీఆర్ పార్కులో బుధవారం ఉదయం వాకింగ్ చేస్తున్న నరేందర్ రెడ్డిని మఫ్టీలో పోలీసులు బలవంతంగా తమ వెంట తీసుకువెళ్లిన విషయం తెలిసిందే.ఈ సందర్భంగా బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ ఫిలిం నగర్ రోడ్డు నంబర్ 7లో ఉన్న నరేందర్ రెడ్డి నివాసానికి వెళ్లి ఆయన తల్లి రుక్కమ్మ, సతీమణి శృతి, కుటుంబ సభ్యులను కలిశారు.నరేందర్ రెడ్డి కుటుంబ సభ్యులతో కేటీఆర్ మాట్లాడుతూ,పోలీసులు నరేందర్ రెడ్డిపై అక్రమ కేసులు బనాయించి బలవంతంగా తీసుకెళ్లిన దృష్ట్యా భయపడొద్దని, ఆందోళన చెందవద్దని పార్టీ కొండంత అండగా నిలుస్తుందని భరోసానిచ్చారు.అటు తర్వాత నరేందర్ రెడ్డి నివాసం వద్ద గుమిగూడిన మీడియా ప్రతినిధులతో కేటీఆర్ మాట్లాడారు.ఈ సందర్భంగా కేటీఆర్ వెంట ఎంపీ రవిచంద్ర,మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, పొన్నాల లక్ష్మయ్య, మహమూద్ అలీ, జగదీష్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు తదితరులు ఉన్నారు.

## రాజగోపాల్ రెడ్డిని కలిసిన మద్ది కర్ణాకర్ రెడ్డి



**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి-** ఈరోజు మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని రంగారెడ్డి జిల్లా కబడ్డీ చైర్మన్ మద్ది కర్ణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి వారి ఫోటో జ్ఞాపికను అందజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్ సుబ్బారు సందీప్ కుమార్ రాఘవేందర్ రెడ్డి పల్లెల శ్రీనివాస్ రెడ్డి సంతోష్ చైతన్య రెడ్డి జర్నలిస్ట్ పూల నాగరాజు మొదలగువారు కలిసి శాలువా తో సత్కరించి ఫోటో జ్ఞాపికను అందజేయడం జరిగింది

## గౌరవ తుమ్మల నాగేశ్వరరావు జౌళిశాఖపై సమీక్ష



**హైదరాబాద్, సెప్టెంబర్ 13, నవభూమి ప్రతినిధి-** గౌరవ వ్యవసాయ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు జౌళిశాఖపై రివ్యూ చేయడం జరిగింది. అన్ని ప్రభుత్వశాఖలు కార్పోరేషన్ల నుండి వారికి అవసరమైన వస్త్రముల కోసం వెంటనే ఆర్డర్లు తెప్పించుకోవాలని టెస్కో నుండి సంఘాల ద్వారా వస్త్రాల ఉత్పత్తికి తగిన చర్యలు తీసుకోవాలని టెస్కో ఎండి శ్రీమతి శైలజా రామయ్యర్ కి ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే ఆర్డర్లు ఇచ్చిన ప్రభుత్వ శాఖలకు వస్త్రాల సప్లైని త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. ఇప్పటికే 96.03 లక్షల మీటర్ల వస్త్రాల ఉత్పత్తి కోసం సంఘాలకు ఆర్డర్ ఇవ్వడం జరిగిందని, సంఘాల నుండి కొనుగోలు చేయబడి సంబంధిత శాఖలకు సప్లై చేయడం జరిగిందని తెలిపారు. నేత కార్మికులకు ఉపాధి కల్పించి వారి సంక్షేమానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి తెలియజేశారు. అదేవిధంగా జీవో 18 ద్వారా వేములవాడ కేంద్రంగా రాజన్న సిరిసిల్లకి యార్న్ డిపో మంజూరి చేసిన విషయాన్ని మంత్రి మరోసారి గుర్తుచేశారు. ఇట్టి యార్న్ డిపోకి 50 కోట్ల నిధులు మంజూరి చేయడం జరిగిందని తెలియజేశారు

## స్థానిక ఎమ్మెల్యేని ముఖ్యఅతిథిగా ఆహ్వానించిన డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్

### 71వ అఖిల భారత సహకార వారోత్సవాలకు ఆహ్వానం

**భీమారం నవంబర్ 13 నవభూమి ప్రతినిధి:** భీమారం మండలం కాజిపల్లి గ్రామంలో నవంబర్ 19 తారీకున జరిగే 71వ అఖిల భారత సహకార వారోత్సవాలకు ముఖ్య అతిథిగా రావాలని ఈరోజు జైపూర్ మండలం ఇందారం గ్రామంలో చెన్నూరు నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సన్మానం చేసి ఆహ్వాన పత్రిక అందజేసి ఆహ్వానించడం జరిగింది అని తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ అన్నారు. కార్యక్రమం లో పొన్నం యాదవ్ ఫయాజ్,బండారి సత్యనారాయణ, రాజేష్ యాదవ్,వెంకటేష్ పాల్గొన్నారు

# లగచర్ల ఘటనను సమర్థిస్తున్న కేటీఆర్: మంత్రులు



**హైదరాబాద్, సెప్టెంబర్ 13, నవభూమి ప్రతినిధి-** బీజేపీ రైతుల అరెస్టును ఖండిస్తున్నా సందర్భంలో అధికారులపై జరిగిన దాడి పై కూడా బీజేపీ నేతలు కిషన్ రెడ్డి ఈటెల రాజేందర్ డికె అరుణ స్టాండ్ చెప్పాలి. ప్రజా పాలనలో నిరసనలు తెలుకునే హక్కు ఉంది.. న్యాయ స్థానాలకు వెళ్ళే హక్కు ఉంది. రాష్ట్రంలో ఉన్న పోలీసు అధికారులకు సూచన ఆదేశాలు ఎక్కడైనా నిరసనలు చేసుకోవచ్చు పరిధి దాటితే చర్యలు తీసుకోవాలి. కేటీఆర్ అధికారుల దాడి ఖండించకపోగా సురేష్ మా పార్టీ వారే .. ఏ చేస్తారు అంటున్నారు ప్రజలకు ఏం చెప్తున్నారు . మీ హయంలో లాఠీ పట్టి కొడుతుంటే దెబ్బకు తిన్నాం తప్ప తిరగబడలేదు. రైతుల దగ్గరకు తప్పుదారి పట్టించింది పోయి సపోర్ట్ చేస్తున్నారా...? డికె అరుణ అధికారుల మీద దాడి మీద సమర్థించినట్లు మాట్లాడుతున్నారు. కేంద్ర ప్రభుత్వ అధికారులు బీజేపీ నాయకుల మాటలు గమనించాలి.

# పారిశుద్ధ్య నిర్వహణలో అలసత్వం ప్రదర్శించవద్దు

■ ఎమ్మెల్యే జిఎమ్ఆర్



**పటాన్ చెరు - నవభూమి ప్రతినిధి** జిహెచ్ఎంసి పరిధిలోని భారతీ నగర్,రామచంద్రపురం పటాన్ చెరు డివిజన్ల పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణలో అలసత్వం ప్రదర్శించవద్దని, ప్రతి కాలనీలో నిరంతరం చెత్త సేకరణ చేయాలని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిహెచ్ఎంసి అధికారులు, రాంకీ సంస్థ ప్రతినిధులతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ల పరిధిలో చెత్త సేకరణకు వినియోగిస్తున్న వాహనాలు సరిగా పనిచేయడం లేదని తెలిపారు. కాలనీలో, రహదారులలో సేకరించిన చెత్తను తక్షణమే సంబంధిత వాహనాలలో



తరలించాలని ఆదేశించారు. ప్రతిరోజు ఉదయం నాలుగు గంటల నుండి పారిశుధ్య కార్మికుల విధులు ప్రారంభం కావాలని, ఈ విషయంలో నిర్లక్ష్యం వహించకూడదని సూచించారు. నూతనంగా ఏర్పాటు అవుతున్న కాలనీలలో సైతం చెత్త సేకరణ చేపట్టాలని ఆదేశించారు. జిహెచ్ఎంసి ఉన్నత అధికారులతో పాటు పారిశుద్ధ్య విభాగం అధికారులు ప్రతి రోజు ఉదయం కాలనీలలో విధిగా తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో బల్దియ డిప్యూటీ కమిషనర్ సురేష్, ఏఎమ్ హెచ్ విజయ్ కుమార్, రాంకీ సంస్థ జోనల్ ఇంచార్జ్ రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కాసాని జ్ఞానేశ్వర్ కుమారుని వివాహంలో పాల్గొని ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు కొలను హనుమంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ నవంబర్13: నవభూమి (ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్ర బి.ఆర్.ఎస్. పార్టీ సీనియర్ నాయకులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కుమారుడి వివాహంలో పాల్గొని నూతనవధువరులను ఆశీర్వదించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి . ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొలన్ నర్సింహా రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జహంగీర్ భాయ్, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి మైనారిటీ అధ్యక్షులు ఎండి అంజాద్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులను వెంటనే విడుదల చేయాలి

**హైదరాబాద్, సెప్టెంబర్ 13, నవభూమి ప్రతినిధి:** మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, రైతులను వెంటనే విడుదల చేయాలని, ఫార్మా క్లస్టర్ ఏర్పాటు ఉపసంహరించుకోవాలని ఒక ప్రకటనలో డిమాండ్ చేసిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కొడంగల్ మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి అరెస్ట్ అక్రమం అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేసిన రైతులను భేషరతుగా విడుదల చేయాలి కొడంగల్ లో అధికారుల మీద రైతన్నల తిరుగుబాటు ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం ఇందిరమ్మ రాజ్యం .. ఇంటింటా దౌర్భాగ్యం అన్నట్లు పరిస్థితులను తీసుకువచ్చారు ఇండ్లు కూలగొడతారని ప్రజలు, భూములు లాక్కుంటారని రైతులు కంటి మీద కునుకు లేకుండా ఆందోళన చెందుతున్నారు విద్యార్థి, నిరుద్యోగుల నుండి, ఆడబిడ్డలు, అవ్వా,తాతలు, ఆటోడ్రైవర్లు, రైతన్నలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా రోడ్డెక్కుతున్నారు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రులు విదేశీ పర్యటనలు, పక్క రాష్ట్రాల ఎన్నికల ప్రచారంలో మునిగి తేలుతున్నారు కాంగ్రెస్ పాలన మీద ప్రజల్లో వ్యతిరేకత ఎందుకు వచ్చిందో సమీక్షించుకునే తీరిక కూడా వారికి లేదు 11



నెలలలో 80 వేల కోట్లు అప్పులు తెచ్చి ఒక్క పథకమూ అమలు చేయడం లేదు సంక్షేమ పాలన పోయి సంక్షోభ పాలన వచ్చింది కొడంగల్ ఫార్మా క్లస్టర్ ఏర్పాటును ప్రభుత్వం ఉప సంహరించుకోవాలి గత ప్రభుత్వం ఫార్మాసిటీ కోసం 18 వేల ఎకరాలు సేకరించి పెట్టింది .. దానిని పక్కన పెట్టి ఫార్మా క్లస్టర్ ల పేరిట రైతులలో ఆందోళన రేపి రచ్చ చేసుకోవడం ఏ విజ్ఞత మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, రైతులను వెంటనే విడుదల చేయాలని, ఫార్మా క్లస్టర్ ఏర్పాటు ఉపసంహరించుకోవాలని ఒక ప్రకటనలో డిమాండ్ చేసిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

# బీజేపీ క్రియాశీల సభ్యత్వ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు సి.గోదావరి అంజిరెడ్డి

**పఠాన్ చెరు - నవభూమి ప్రతినిధి:** పఠాన్ చెరు డివిజన్ పరిధిలోని భారతినగర్ డివిజన్ లో క్రియాశీల సభ్యత్వ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు సి.గోదావరి అంజిరెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సి.గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ కష్టపడి అందరు కలసికట్టుగా పని చేసి మెంబర్ షిప్ పూర్తి చేసినందుకు అందరికీ అభినందనలు తెలియజేశారు. అలాగే క్రియాశీల సభ్యులను కూడా చేయించి జిల్లాలో భారతి నగర్ డివిజన్ మొదటి స్థానంలో వుండే విధంగా కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పఠాన్ చేరు అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గుప్తా, డివిజన్ అధ్యక్షులు నందరెడ్డి, బిళ్ళ రవి,ఎల్లారెడ్డి గారు లక్ష్మణ్, మహిళా మోర్చ నాయకులు శిరీష, గీతా,రజినీ తదితరులు పాల్గొన్నారు.



# చరిత్రకారుడు నశీర్ అహమ్మద్‌కు ‘ సాహితీ పురస్కారం’ ప్రదానం

**హైదరాబాద్, సెప్టెంబర్ 13, నవభూమి ప్రతినిధి:** అమరజీవి పొట్టి శ్రీరాములు స్మారక ఏర్పాటు చేసిన పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రకటించిన సాహితీ పురస్కారాన్ని ప్రముఖ చరిత్రకారులు సయ్యద్ నశీర్ అహమ్మద్ మంగళవారం రాత్రి స్వీకరించారు. తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య వెలుదండ నిత్యానంద రావు అధ్యక్షతన డాక్టర్ నందమూరి తారక రామారావు కళామందిరంలో జరిగిన పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సయ్యద్ నశీర్ అహమ్మద్ (వచన రచన) రచించిన “ ఆజాద్ హింద్ ఫౌజ్ : ముస్లిం పోరాట యోధులు” గ్రంథంతోపాటు శ్రీయుతులు పెండ్యాల కిషన్ శర్మ (పద్య కవిత), శ్రీమతి మెర్సీ మార్గరేట్ (వచన కవితా), వెల్లివెల్లి రాజమౌళి (బాల సాహిత్యం), కొట్టం రామకృష్ణారెడ్డి (కథ/ కథానిక), డాక్టర్ తాళ్లపల్లి యాకమ్మ (నవల), శ్రీమతి పి. ఎ దేవి (నాటకం), గురుమూర్తి గుబిలి (అనువాదం), డాక్టర్ చాగంటి తులసి (రచయిత్రి ఉత్తమ రచన) లు వెలువరించిన మరో తొమ్మిది గ్రంథాలకు 2022 ఎడాదికిగాను సాహితీ పురస్కారాలను ప్రదానం చేసారు. ఈ సందర్భంగా సయ్యద్ నశీర్ అహమ్మద్ మాట్లాడుతూ తాను మూడు దశాబ్దాల కాలంలో రచించిన గ్రంథాలను ఎంపిక చేసిన ప్రభుత్వ - ప్రయివేటు గ్రంథాలయాలకు, ఎంపిక చేసిన చరిత్ర అధ్యాపకులకు, ఉపాధ్యాయులకు, జర్నలిస్టులకు “చిరుకానుక”గా అందిస్తున్నట్టు తెలిపారు. అంతేకాకుండా ఆసక్తిగల పాఠకులకు ఈ గ్రంథాల పిడిఎఫ్ ఫైళ్ళను కోరిన ఉచితంగా అందజేస్తున్నామని ఆయన వెల్లడించారు. భవిష్యత్తులో కూడా తమ గ్రంథాలను ఎంపిక చేసిన గ్రంథాలయాలను ఆసక్తిగల పాఠకులకు అందజేయగలమని నశీర్ అహమ్మద్ ప్రకటించారు. ప్రస్తుత “ఆజాద్ హింద్ ఫౌజ్ ముస్లిం పోరాట యోధులు” గ్రంథాన్ని తన బాల్యమిత్రులు సుప్రీం కోర్టు విశ్రాంత సెక్రటరీ జనరల్ వేదాంతం సితారామావధాని ప్రోత్సాహం, ఆర్థిక సహకారంతో ప్రచురితం అయ్యిందన్నారు. ఈ గ్రంథాన్ని ఎంపికచేసిన పలు గ్రంథాలయాలను, ఆసక్తిగల పాఠకులకు కానుకగా అందించామని నశీర్ అహమ్మద్ సభాముఖంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా



ప్రభుత్వ పూర్వపు సలహాదారు డాక్టర్ కె వి రమణాచారి %×ూూ% ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగు విశ్వవిద్యాలయం విశ్వవిద్యాలయం పూర్వపు ఉపాధ్యక్షులు ఆచార్య తంగెడ కిషన్ రావు మాట్లాడుతూ పురస్కారం కోసం మొత్తం 300 గ్రంథాలను పరిశీలించి వివిధ సాహిత్య ప్రక్రియలలో పది పుస్తకాలను ఎంపిక చేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వై. రెడ్డి శ్యామల పాల్గొనగా విశ్వవిద్యాలయం సహాయ సంచాలకులు రింగు రామమూర్తి పురస్కారాల ప్రదానోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముందు తెలుగు విశ్వవిద్యాలయం విద్యార్థులు పలు కళా - సాంస్కృతిక కార్యక్రమాలను జనరంజకంగా ప్రదర్శించారు.

# బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన

## ముఖ్యఅతిథి ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి-** నాగోల్ డివిజన్ పరిధిలోని నాగోల్ జంక్షన్ నుంచి బండ్లగూడా తాజా టిఫిన్స్ వరకు నూతనంగా నిర్మించే బి.టీ.రోడ్డు పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ .ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడం జరుగుతుందని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆనంతుల రాజిరెడ్డి, చెరుకు ప్రశాంత్ గౌడ్,డివిజన్ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి, ఎల్.బి.నగర్ నియోజకవర్గ భారస పార్టీ మహిళా అధ్యక్షురాలు రంగేశ్వరి, సతీశ్ యాదవ్, శిల్ప, ఆజాద్,రంజిత్, శ్రీధర్,అధికారులు డి.ఈ.కనకయ్య, ఏ.ఈ.దీపక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కమిషన్‌ను కల్సిన దళిత చైతన్య వేదిక నాయకులు




**హైదరాబాద్, సెప్టెంబర్ 13, నవభూమి ప్రతినిధి-** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమీషన్ విజయవాడ వారిని కలిసి దళిత చైతన్య వేదిక నాయకులు పిర్యాదు చేసారు. ఈ మేరకు బుధవారం దళిత చైతన్య వేదిక నాయకులు రాజోలు అంబేడ్కర్ సామాజిక భవనంలో మాట్లాడుతూ ప్రతినెల ఆఖరి తారీఖున పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా మండలంలోని ఏదొక గ్రామంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాలపై అవగాహన కల్పించాల్సిన బాధ్యతను సంబంధిత అధికారులు విస్మరిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమీషన్ డిప్యూటీ డైరెక్టర్ బి జీవన్ కుమార్ పుత్ర దృష్టికి మంగళవారం దళిత చైతన్య వేదిక నుండి దళిత చైతన్య వేదిక వ్యవస్థాపకులు బత్తుల మురళీకృష్ణ, రాజోలు వైస్ ఎంపీపీ పొలుమూరి శ్యాంబాబు తీసుకెళ్ళినట్లు తెలియచేసారు. రాజోలు మండలంలో గత సెప్టెంబర్, అక్టోబర్ నెలాఖరు తారీఖున సోంపల్లి, చింతలపల్లి గ్రామాల్లో జరిగిన అవగాహన సదస్సులకు మండల స్థాయి అధికారులు హాజరు కాలేదని డిప్యూటీ డైరెక్టర్ జీవన్ పుత్ర కుమార్ కు తెలియచేస్తూ,ఇక మీదట జరిగే ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టాల అవగాహన సదస్సులకు మండల స్థాయి అధికారులు హాజరు అయ్యేటట్లు తగు చర్యలు తీసుకోవాలని ఎస్సీ కమీషన్ డిప్యూటీ డైరెక్టర్ జీవన్ కుమార్ పుత్రను కోరినట్లు దళిత చైతన్య వేదిక నాయకులు తెలియచేసారు. త్వరలోనే జాతీయ ఎస్సీ కమీషన్ న్యూఢిల్లీ వారిని కూడా కలవనున్నట్లు దళిత చైతన్య వేదిక వ్యవస్థాపకులు బత్తుల మురళీకృష్ణ ఈ సందర్భంగా తెలియచేసారు.

# 19న టెక్నీషియన్ పోస్టులకు జాబ్-మేళా

## 50 టెక్నీషియన్ పోస్టుల భర్తీ



**హైదరాబాద్, నవంబర్ 13 , నవభూమి ప్రతినిధి-** ఉస్మానియా యూనివర్సిటీ లోని ఎంప్లాయిమెంట్ బ్యూరో ఆధ్వర్యంలో బొండాడ సర్వీసెస్ ప్రయివేటు లిమిటెడ్ ఆధ్వర్యంలో ఈ నెల 19 న ఉదయం 11 గంటలకు జాబ్ మేళా నిర్వహించనున్నది. ఉస్మానియా యూనివర్సిటీ, ఆర్ట్స్ కాలేజీ ఎదురుగా ఉన్న ఎంప్లాయిమెంట్ బ్యూరో కార్యాలయంలో ఈ జాబ్ మేళా నిర్వహించనున్నారు. కంపెనీలోని 50 టెక్నీషియన్ పోస్టులను ఈ జాబ్ మేళా ద్వారా భర్తీ చేయనున్నారు. ఐ.టి.ఐ, డిప్లొమా, బీ.టెక్, ఎలెక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్, మెకానికల్ చేసిన 18 నుండి 50 సంవత్సరాల వయసు వారికి మాత్రమే ఈ జాబ్ మేళాలో అవకాశం కల్పిస్తున్నట్లు యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఒక ప్రకటనలో తెలియజేసింది. మరిన్ని వివరాలకు రాహుల్ (.9398722629) ను సంప్రదించాలని ఆ ప్రకటనలో కోరారు. విద్యార్థతల సర్టిఫికెట్లతో ఉస్మానియా యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ బ్యూరో వద్ద నేరుగా నవంబర్ 19 న హాజరు కావాలని ప్రకటనలో పేర్కొన్నారు

# ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించిన పోలీసులు





**కుత్బుల్లాపూర్ -నవంబర్ 13:(నవభూమి ప్రతినిధి)** గండి మైసమ్మ చౌరస్తా లో ఆటో స్టాండ్ వద్ద మెడ్చల్ ఎసిపి శ్రీనివాస్ రెడ్డి,దుండిగల్ సిఐతో కలిసి, ఆటో డ్రైవర్లు కు అవగాహన కల్పించారు. ఆటో డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలన్నారు.ఎక్కడ పడితే అక్కడ ఆటోలు నిలిపివేసి, ప్రజలకు ఇబ్బందులు పెడితే కేసులు పేడుతామన్నారు. ఆటో కు సంబంధించిన కాగితాలు దగ్గర పెట్టుకోవాల న్నారు.ఆటో డ్రైవర్లు వద్ద ఉన్న పేపర్లను పరిశీలించారు.ఆటో డ్రైవర్లకు రేపు పోలీసుస్టేషన్ కు రావాలన్నారు.అవగాహన కల్పించిన వారిలో ఎస్సైలు, ఉన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వేను బహిష్కరించిన గ్రామంలో మళ్లీ సర్వే



**హైదరాబాద్, సెప్టెంబర్ 13, నవభూమి ప్రతినిధి-** నిన్న కొన్ని పత్రికలలో వచ్చిన సమాచారం మేరకు నిర్మల్ జిల్లాలోని దిలావర్ పూర్ మండలంలోని గుండంపల్లి మరియు దిలావర్ పూర్ గ్రామస్తులు ఇథనాల్ పరిశ్రమ స్థాపనకు వ్యతిరేకంగా సమగ్ర కుటుంబ సర్వేను బహిష్కరించాలని వార్తలు రావడం జరిగింది. బీసీ కమిషన్ చైర్మన్ జి.నిరంజన్ ఈరోజు నిర్మల్ జిల్లా కలెక్టర్ శ్రీమతి అభిలాష అభినవ్ ఐ.ఏ.ఎస్ తో ఫోన్లో సంప్రదించి విషయాన్ని తెలుసుకోవడం జరిగింది. ఆ గ్రామస్తులను సంప్రదించి ఈ సమగ్ర సర్వే ఫలితాలను వారికి వివరించి అడ్డుకోకుండా ఒప్పించాలని కలెక్టర్ ను కోరడం జరిగింది. కలెక్టర్ వారితో సంప్రదింపులు జరుపుతున్నామని సమగ్ర సర్వేను నిర్వహిస్తామని తెలపడం జరిగింది. ఈ మేరకు బీసీ కమిషన్ తరఫున కలెక్టర్ కు ఒక లేఖను రాయడం జరిగింది.

# డిసెంబర్ 25న క్రిస్మస్ పర్వదినం క్రిస్మస్ వేడుకలు



**హైదరాబాద్, సెప్టెంబర్ 13, నవభూమి ప్రతినిధి-** డిసెంబర్ 25 న క్రిస్మస్ పర్వదినం పండుగ ను పురస్కరించుకొని ప్రజా ప్రభుత్వం నిర్వహించనున్న సెమీ క్రిస్మస్ వేడుకలకు సంబంధించి ఏర్పాట్లు నిర్వహణ, మరియు కమిటీ ఏర్పాటుపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలోని తన కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు. క్రిస్మస్ సెలబ్రేషన్ నిర్వహణపై రాష్ట్రస్థాయి కమిటీతో పాటు ప్రతి నియోజకవర్గంలో నిర్వహించే వేడుకలకు సంబంధించి కూడా కమిటీలు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జిహెచ్ఎంసిలో కూడా వేడుకల నిర్వణకు సంబంధించి కమిటీలు ఏర్పాటు చేయాలని చెప్పారు. కమిటీల ఏర్పాటు తర్వాత వేడుకల నిర్వాహణకు సంబంధించిన పూర్తి యాక్షన్ ప్లాన్ తో రావాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో మైనార్టీ వెల్ఫేర్ స్పెషల్ సెక్రటరీ తాఫ్సీద్ ఇక్బాల్, మైనార్టీ వెల్ఫేర్ కమిషనర్ యాస్మిన్, క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ ఎండి సబిత, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రెటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే జోలికొస్తే తాటతీస్తాం : మాస శేఖర్


**నవభూమి, ఉప్పల్, నవంబర్ 13-** ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డిపై అనుచిత వ్యాఖ్యలకు పాల్పడిన వ్యక్తిపై ఉప్పల్ పోలిస్ స్టేషన్లో పిర్యాదు చేసిన బీఆర్ఎస్ నాయకులు. వివరాల్లోకి వెళితే గత శుక్రవారం రోజున ఉప్పల్ మహంకాళీ ఆలయ సమావేశంలో చెలరేగిన వివాదంలో లింగంపల్లి రామకృష్ణ అనే వ్యక్తి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని అసభ్య పదజాలంతో దూషిస్తూ లక్ష్మారెడ్డి ఉప్పల్ కు చెందిన వాడు కాదు ఈ ప్రాంతానికి, ,మహంకాళీ గుడికి అతనికి సంబంధం లేదంటూ అనుచిత వ్యాఖ్యలు చేశారు. అతని మాటలు విడియోల్లో స్పష్టంగా రికార్డ్ అయ్యింది. జరిగిన ఈ సంఘటనపై టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాస శేఖర్ ఆధ్వర్యంలో రామకృష్ణపై పోలీసులకు రాతపూర్వకంగా పిర్యాదు చేసిన బీఆర్ఎస్ శ్రేణులు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే అనే కనీస గౌరవం లేకుండా మాట్లాడటం సిగ్గుచేటని మండిపడ్డారు. ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న లక్ష్మారెడ్డి పై అడ్డగోలుగా మాట్లాడితే సహించేది లేదని, నాలుక చీరేస్తామని హెచ్చరించారు. పోలీసులు వెంటనే అతన్ని అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు ఉండాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విబి.నరసింహ, చేర్యాల శ్రీనివాస్, పార్నంది నర్సింగ్ రావు,



మొగలిపాక రాంచందర్, ఎడ్ల పరమేష్, సుందర్, హనీఫ్, అశోక్ చారి, బాబు, బాలు, అవినాష్ యాదవ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహా నగరంలో మాయగాడు

- నేవీలో ఉద్యోగాలు.. వ్యాపారంలో పెట్టుబడి పేరుతో టోకరా
- నిందితులను అరెస్టు చేసిన మధురానగర్ పోలీసులు



వెంగళరావునగర్, నవంబర్ 13: అతడో మోసగాడు. తన మాయమాటలతో మభ్యపెట్టి లక్షల్లో దండుకుని ఉడాయిస్తాడు. తాను పేరుగాంచిన జ్యోతిష్య నిపుణుడనని.. రాజకీయ పలుకుబడి, పరపతి ఉన్నదని చెప్పి నేవీలో ఉద్యోగం పేరిట ఒకరిని, వాస్తు దోషానికి పరిహారం చేస్తానని నమ్మించి మరొకరిని, వ్యాపారంలో పెట్టుబడి పెడితే అధిక లాభాలంటూ వేరొకరిని మోసం చేసి లక్షల రూపాయలు దోచుకున్నాడు. ఈ మాయగాడిని మధురానగర్ పోలీసులు అరెస్టు చేశారు. ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ కథనం ప్రకారం.. ఎల్లారెడ్డిగూడలోని హెచ్‌బీ రెసిడెన్సీలో ఉమా మధుసూదన్ (52) మార్చి నెలలో అద్దెకు దిగాడు. అతడితో పాటు అతడి ఫ్లాట్‌లో పి.సంతోష్‌కుమార్, జె.రాకేశ్, పి.సుమాంజలి కూడా ఉన్నారు.

తాను జ్యోతిష్య నిపుణుడనని.. ఓఆర్ఎస్ హెల్త్ డ్రింక్స్ బిజినెస్‌తో పాటు తనకు రాజకీయంగా మంచి పలుకుబడి కూడా ఉన్నదంటూ చుట్టుపక్కల వారికి చెప్పుకొచ్చాడు. ఈ క్రమంలో ఇదే ప్రాంతంలో ఉంటున్న నర్సింగరావు తనకు కొన్ని ఇబ్బందులు ఉన్నాయని, తన ఇంటి వాస్తును చూడాలని ఉమా మధుసూదన్‌ను సంప్రదించాడు. పూజలు చేయాలని చెప్పి అతడి వద్ద నుంచి రూ.లక్షలు దండుకున్నాడు. ఇదే అపార్ట్‌మెంట్‌లో వాచ్‌మన్‌గా పనిచేస్తున్న ఎస్.రాంబాబు వద్ద కూడా అతడి కుమారుడికి ఇండియన్ నేవీలో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి రూ.3లక్షలు తీసుకున్నాడు.

ఉద్యోగం రాకపోవడంతో తన రాజకీయ పలుకుబడితో డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు ఇప్పిస్తానని నమ్మబలికి మరో లక్ష దండుకున్నాడు. ఇదే అపార్ట్‌మెంట్‌లో ఉండే పల్లే సరితతో వ్యాపారంలో పెట్టుబడి పెడితే అధిక లాభాలు వస్తాయంటూ నమ్మించి రూ.7.5 లక్షలు స్వాహా చేశాడు. ఎంతకీ ఉద్యోగాలు రాకపోవడం.. డబుల్ బెడ్రూమ్ ఇల్లు మంజూరు కాకపోవడం.. వ్యాపారంలో ఇస్తానన్న లాభాల మాట అటుంచి.. అసలు డబ్బే ఇవ్వలేదు. అంతేకాదు.. చెప్పాపెట్టకుండా ఇంటికి తాళం వేసి ఉడాయించాడు. వేర్వేరు ఫిర్యాదులతో మూడు కేసులు నమోదు చేసిన పోలీసులు.. పరారీలో ఉన్న నిందితుడు మధుసూదన్, అతడికి సహకరించిన సంతోష్, రాకేశ్, సుమాంజలిని అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. బాధితులు ఇంకా ఉంటే పీఎస్‌లో ఫిర్యాదు చేయాలని మధురానగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ సూచించారు.

# భయం గుప్పిట్లో బతుకమ్మకుంట

**అంబర్‌పేట-నవభూమి:** బతుకమ్మకుంట ప్రాంతంలో బుధవారం హైటెన్షన్ వాతావరణం నెలకొంది. బతుకమ్మ కుంట ఆక్రమణకు గురైందన్న ఫిర్యాదులతో హైడ్రా బృందం పర్యటించడంతో స్థానికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. పైగా చెరువు చుట్టుపక్కల ప్రాంతంలో భారీగా పోలీసులను మోహరించడంతో తమ ఇండ్లను కూల్చివేస్తారేమోనన్న భయంతో స్థానికులు తీవ్ర ఆందోళనలకు గురయ్యారు. తమ ఇండ్లను కూల్చవద్దంటూ నిరసన తెలిపారు. ఇండ్ల జోలికి రాకుండా చెరువును సుందరీకరించాలంటూ డిమాండ్ చేశారు. ఒక దశలో కమిషనర్ రంగనాథ్‌ను స్థానికులు చుట్టుముట్టి తమ ఇండ్ల విషయంలో నిలదీశారు. అయితే 'చెరువును పునరుద్ధరిస్తాం తప్ప..ఇండ్లను కూల్చేదే లేదం'టూ కమిషనర్ చెప్పినా.. స్థానికుల్లో భయం మాత్రం పోలేదు.

బతుకమ్మకుంట చెరువులో చెత్త, నిర్మాణ వ్యర్థాలు పోయడంతో చెరువు ఆనవాళ్లు కోల్పోయిందని, ముందు చెరువు పునరుద్ధరించడమే తమ లక్ష్యమని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పేర్కొన్నారు. హైడ్రాకు నోటీసులు ఇచ్చే అధికారముందని, ఆక్రమణదారులకు హైడ్రా నోటీసులు వెళ్తూనే ఉంటాయన్నారు. బుధవారం అంబర్‌పేటలోని బతుకమ్మకుంటను జీహెచ్ఎంసీ , అంబర్‌పేట రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో కలిసి రంగనాథ్ సందర్శించారు. బతుకమ్మకుంట చెరువును పరిశీలించిన కమిషనర్..5.15 ఎకరాల స్థలాన్ని చదును చేసే పనులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. అయితే బతుకమ్మకుంటకు హైడ్రా బృందం వస్తుందన్న సమాచారంతో స్థానికులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకున్నారు.

తమ ఇండ్లు కూల్చేస్తారేమోనన్న భయంతో రెండు నెలలుగా కంటిమీద కునుకు లేకుండా ఉంటున్నామని వీకర్ సెక్షన్ కాలనీవాసులు, స్థానికులు కమిషనర్‌కు చెప్పారు. హైడ్రా బృందం వస్తుందంటేనే కూల్చివేతలు జరుగుతాయన్న భయంతో ఉన్న స్థానికులు కమిషనర్‌ను తమ ఇండ్ల విషయంపై ప్రశ్నించారు. ఒకవైపు స్థానికులకు నచ్చచెప్పే దిశగా తాము ఇప్పుడున్న ఇండ్ల జోలికే వెళ్లమని, ప్రస్తుతం ఉన్న ఖాళీ స్థలాన్ని చదును చేసి చెరువును పునరుద్ధరిస్తామని రంగనాథ్ వారికి చెప్పారు. బతుకమ్మకుంటలో కూల్చివేతలు ఉండవని, కూల్చివేతలు చేపడతామనే అపోహ తొలగించేందుకే తాను బతుకమ్మకుంటకు వచ్చానని రంగనాథ్ చెప్పారు. చెరువులోకి నీరు వచ్చే మార్గాలపై అధికారులతో చర్చిస్తామని, ప్రస్తుతం ఉన్న ఐదు ఎకరాల స్థలంలోనే చెరువును పునరుద్ధరిస్తామన్నారు. చెరువును మరో రెండు నెలల్లో సుందరీకరిస్తామన్నారు.

సర్వే నంబర్ 563లో 1962-63 లెక్కల ప్రకారం మొత్తం 14.06 ఎకరాల విస్తీర్ణంలో బతుకమ్మ చెరువు ఉండేదని, బఫర్‌జోన్‌తో కలిపి మొత్తం వైశాల్యం 16.13 ఎకరాల విస్తీర్ణంగా సర్వే అధికారులు తేల్చినట్లు రంగనాథ్ తెలిపారు. స్థానికులు కొందరు తమ వద్ద ఉన్న మ్యాపులు చూపించబోతే తాను ఆ మ్యాపులన్నీ పరిశీలించి, లీగల్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో మాట్లాడిన తర్వాతే బతుకమ్మకుంటకు వచ్చానని, చెరువును ప్రస్తుతం ఉన్న 5.15 ఎకరాల భూమిలోనే పునరుద్ధరిస్తామని చెప్పారు. ప్రస్తుతం అక్కడ నివాసముంటున్న వారికి ఎలాంటి ముప్పు లేకుండా చెరువు తవ్వాలంటూ అధికారులకు సూచించారు. ఒకప్పటి ఎర్రకుంటనే కాలక్రమంలో బతుకమ్మకుంటగా మారిందని స్థానికులు చెప్పడంతో పాటు రెవెన్యూ రికార్డులు కూడా ఇవే చెబుతున్నాయని రంగనాథ్ స్థానికులతో అన్నారు. బతుకమ్మకుంటలో జేసీబీతో వెంటనే పనులు మొదలు పెట్టాలని అధికారులకు చెప్పగా, వారు జేసీబీలను తెప్పించి ఖాళీ స్థలంలో పెరిగిన పిచ్చిమొక్కలు, నిర్మాణ వ్యర్థాలు, చెత్తాచెదారాన్ని తొలగించే పనులు ప్రారంభించారు. కమిషనర్ రంగనాథ్ వెంట డిప్యూటీ కమిషనర్ సుధ, డిప్యూటీ సిటీ ప్లానర్ రాంరెడ్డి, అంబర్‌పేట సర్కిల్ డీసీ మారుతీ దివాకర్, తహసీల్దార్ వీరాభాయి పాల్గొన్నారు.

# చదువుకోసం తప్పని తిప్పలు

- వసతులు లేక విద్యకు దూరమవుతున్న విద్యార్థులు
- మైదానంలో అన్నం తింటున్న విద్యార్థులు
- గదులులేక విద్యార్థులకు అందని సరైనా విద్యా
- బాత్రూంకోసం విద్యార్థుల అవస్థలు
- గ్రామానికి నాలుగు కిలోమీటర్ల దూరంలో బడి
- జిన్నారం పాఠశాలపై ప్రత్యేక కథనం








**పఠాన్ చెరు - నవభూమి ప్రతినిధి** సరిపడా తరగతి గదులు లేక ఇబ్బంది పడుతున్న మండల కేంద్రమైన జిన్నారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు.ఇది ఒకప్పుడు సంగారెడ్డి జిల్లాలోనే మంచి ప్రాధాన్యత కలిగిన పాఠశాలగా పేరుంది.ఇక్కడ చదువుకున్న పూర్వ విద్యార్థులు మంచిమంచి స్థానాల్లో స్థిరపడ్డారు,కానీ ప్రస్తుతం ఈ పాఠశాల పరిస్థితి అధ్వానంగా మారిందని చెప్పుకోవచ్చు.ప్రస్తుతం ఈ పాఠశాలలో మొత్తం 320 మంది విద్యార్థులు చదువుతున్నారు.

వారు చదువుకోసం పడుతున్న తిప్పలు చెప్పుకోలేని పరిస్థితి.ఇక్కడ ఐదవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యాభోదన జరుగుతుంది.తెలుగు మరియి ఇంగ్లిష్ తరగతులకు మొత్తం కలిపి పది సెక్షన్లు ఉన్నాయి.దానికి తోడు సైన్స్ ల్యాబ్ మరియు కంప్యూటర్ కోచింగ్ లు కూడ ఉన్నాయి.అంటే విద్యాబోధనకు మొత్తం 12 తరగతులు అవసరం,కానీ ప్రస్తుతం ఈ పాఠశాలలో ఐదు తరగతి గదులు మాత్రమే ఉన్నాయి.అంటే అదనంగా ఇంకా ఏడు తరగతి గదులు కావాలి.సరిపడ గదులు సరైనా విద్యా అందంచలెక పోతున్నమాంటూ ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గదులులేక సైన్స్ ల్యాబ్ మరియు కంప్యూటర్ కోచింగ్ తరగతి గదుల్లోనే చెబుతూ నెట్టుకోస్తున్నామాంటూ ఉపాధ్యాయులు చెబుతున్నారు. ఎక్కడేమి దిక్కులేక వంటగది కోసం ఏర్పాటుచేస్తున్న నిర్మాణంలో ఉన్న షెడ్డు అసంపూర్థిగా ఆగిపోవాడంతో దాన్నికుడా తరగతి గదుల్లా వాడుతున్న దౌర్భాగ్యపు పరిస్థితి నెలకొంది.అదికూడా మధ్యన పార్టీషన్ గోడ లేకుండా ఆటోబోర్డు ఇటోబోర్డు పెట్టుకోని విద్యార్థులను నేలపైన కూర్చోపెట్టి ఉపాధ్యాయులు విద్యాబోధన చేస్తున్నారు.సరిపోను గదులు లేకపోవడంతో ఒక సెక్షన్ విద్యార్థులు క్లాస్ రూములో ఉంటే,మరోసెక్షన్ విద్యార్థులు బయట మైదానంలో ఉంటూ కాలక్షేపం చెయ్యాల్సిన పరిస్థితి.ఇదిలా ఉంటే డైనింగ్ గది లేకపోవడంతో మధ్యాహ్నం సమయంలో ఎర్రటిఎండలో మైదానంలో కూర్చొని విద్యార్థులు అన్నం తింటున్నారు.ఇక బాత్రుముల కోసం ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు,అమ్మాయిలకు బాత్రూంవస్తే వాళ్ళు పడుతున్న బాధలు చెప్పుకోలేని పరిస్థితి అంత దారునంగా ఉంది బాత్రుముల పరిస్థితి.కాలంతో పోటీపాడుతున్న ఈరోజుల్లో ఇంత వెనుకబడి ఉన్నారంటే ఇది ఎక్కడో మారుమూల ప్రాంతం కాదు,హైదరాబాద్ నగరానికి కూతవేటు దూరంలోనే ఈ పాఠశాల ఉంటుంది.సంగారెడ్డి జిల్లా జిన్నారం పాఠశాల అంటే ఒకప్పుడు చాల ఫెమస్,కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేకపోయింది.అదనపు గదులు కావాలంటూ రాజకీయ నాయకులకు అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకునే నాదులే కరువయ్యారు.అప్పటి పూర్తికి సరే అంటారు వెళ్ళిపోతారు,మళ్ళీ ఇటువైపు కన్నెత్తికూడ చూడరు.ప్రభుత్వ బడులపై ప్రజలకు సగం నమ్మకం పోయింది,అధికారులు ఇలానే వదిలేస్తే పూర్తిగా నమ్మకం పోతుంది.ఇదిలా ఉంటే గ్రామానికి పాఠశాల సుమారు 4 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది.చదువు కావాలంటే పిల్లలు రోజుకు రానుపోను 8 కిలోమీటర్లు వచ్చి పోవాల్సిందే.బడికి రావాడానికి అమ్మాయిలు చాలా ఇబ్బంది పడుతుంటే,కొంతమంది తల్లితండ్రులు బయపడి స్కూలే మానిపించారు.పాఠశాలను గ్రామంలో ఏర్పాటు చేయండి అంటూ విద్యార్థులు తల్లిదండ్రులు ఎన్నిసార్లు చెప్పినా వాళ్ళగోడు వినేవాళ్ళే కరువయ్యారు. మద్యంషాపు గ్రామంలో ఉండి,చదువుకునే బడి గ్రామానికి దూరంగా ఉండటం చాలా విడ్డురంగా ఉంధంటూ స్థానికులు చెబుతున్నారు.ఇప్పటికైనా తిరిగి బడిని గ్రామంలోనే ఏర్పాటు చెయ్యాలని విద్యార్థులు వారి తల్లితండ్రులు కోరుతున్నారు.ఎది ఏమైనప్పటికి జిల్లా కలెక్టర్,సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు ఇప్పుడైనా స్పదించి అదనపు గదులతో పాటు,విద్యార్థులకు కావాల్సిన అన్ని వసతులు ఏర్పాటుచేసి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు సహకరించాలని ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లితండ్రులు కోరుతున్నారు.

